
సాక్షి 24|7
శ్రీకాకుళం
గురువారం 24-8-2017



ఇది అవినీతికి పరాకాష్ట. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పద్నాలుగేళ్లుగా జరుగుతున్న దోపిడీ. వంగర మండలం కొత్తమరువాడ అంగన్‌వాడీ కేంద్రం–2లో అవినీతి విశ్వరూపం కనిపిస్తోంది. ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సాకుతో ప్రతినెలా ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని అక్కడి కార్యకర్తే మింగేస్తున్నారు. అధికారుల కళ్లు గప్పి, పాలకులకు తెలియకుండా జరుగుతున్న ఈ అక్రమం ఆనవాళ్లు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి. పేరుకు మారుమూల గ్రామమే అయినా ఈ ఘటనతో కొత్తమరువాడ జిల్లాను ఉలిక్కి పడేలా చేస్తోంది.


ఆగస్టు 31వరకు హాజరు పూర్తిగా వేసిన దృశ్యం

అవినీతికి పరాకాష్ట

వంగర:

ఇక్కడ అధికారుల పర్యవేక్షణ ఉం డదు. నాయకుల రాక అంతంత మాత్రమే. ఇంకేం అవినీతి వృక్షం వేళ్లూనుకుపోయింది. పద్నాలుగేళ్లుగా అడ్డూ అదుపు లేనంతగా ఇక్కడ మింగుడు కార్యక్రమం జరుగుతోంది. వంగర మండల పరిధి కొత్తమరువాడ అంగన్‌వాడీ కేంద్రం–2లో అవినీతి జరుగుతోంది. ఇక్కడ పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త వడ్డి శోభారాణి ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు జరిపినట్లు నమోదు చేసి ప్రతి నెల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందజేసే

- మిగతా 2లో▸



అక్రమాలు వెలుగు చూసిన అంగన్‌వాడీ కేంద్రం



ఈ ఫొటోలో కనిపిస్తున్న బాలింత పేరు మరిపి గౌరీ. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం అలజంగి గ్రామానికి చెందిన మహిళ. ఈమె గర్భిణిగా ఉన్నప్పుడు, అబ్బాయి పుట్టి ఏడు నెలలు కిందట నుంచి వీరికి పౌష్టికాహారం అందిస్తున్నట్లు రికార్డులో నమోదు చేశారు. అయితే తమకు ఏ ఒక్క రోజూ కేంద్రం నుంచి భోజనం కానీ, సరుకులు కానీ ఆమె అందలేదని తెలిపారు.



చిత్రంలో కనిపిస్తున్న బాలింత పేరు పెద్దింటి లలిత. వంగర మండలంలోని ఇరువాడ గ్రామానికి చెందిన మహిళ. ఈమె పేరుతో తొమ్మిది నెలల నుంచి కేంద్రం వద్ద భోజనం అందిస్తున్నామని రికార్డులో రాశారు. వాస్తవానికి ఏ ఒక్క రోజూ కేంద్రంలో భోజనం పెట్టలేదని, సరుకులు కూడా పంపిణీ చేయలేదని ఆమె తెలిపారు.

కిలిమంజారో పర్వతారోహకులకు సన్మానం



11 లో▸

భార్య ఒడిలోనే..



రణస్థలం కూడలి బుధవారం ఓ హృదయ విదారక దృశ్యానికి సాక్షిగా నిలిచింది. కళ్ల ఎదుటే భర్త ఊపిరి ఆడక విలవిలలాడిపోతుంటే ఆ భార్య రాల్చిన కన్నీటిని చూసి కుమిలిపోయింది. అంతవరకు తన పక్కనే ఉన్న వ్యక్తి ఉన్నట్టుండి ప్రాణాలు విడిచేయడం చూసి ఒక్క క్షణం ఆగిపోయిన ఆమె గుండె చప్పుడును గమనించి మూగైపోయింది. తీవ్రమైన ఆస్తమాతో ఓ వృద్ధుడు రణస్థలం కూడలిలో భార్య ఒడిలోనే కన్ను మూశారు.

3 లో▸

డైట్‌సెట్ ఫలితాల విడుదలలో జాప్యం

- రెండు నెలలుగా విద్యార్థుల ఎదురుచూపు
- డిగ్రీలో చేరకుండా ఎదురుచూస్తున్న వైనం
- విద్యా సంవత్సరం కోల్పోతామని ఆందోళన

10 లో▸

మెరుపుదాడి



వంగర మండలం రుషింగి సమీపంలో నిర్మిస్తున్న వంతెన వద్ద మంగళవారం కనిపించిన పిడుగు దృశ్యమిది. భూమిపై మెరుపు దాడి చేస్తున్న ఈ చిత్రాన్ని అదే గ్రామానికి చెందిన ఓ ఔత్సాహికుడు ఇలా చిత్రంలో బంధించారు.

- వంగర

సీట్లు కొత్తవి.. ఫీట్లు పాతవి!

- జిల్లా ఖజానా కార్యాలయంలో పెరుగుతున్న అక్రమాలు
- టీఏ పేరిట ప్రభుత్వ ధనం స్వాహా
- తనిఖీల పేరిట వసూళ్లు


ఖజానా శాఖ కార్యాలయం

శ్రీకాకుళం పాతబస్టాండ్:

జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది తీరు మారడం లేదు. రెండు నెలల కిందటే ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యాలయంలో కొందరి సీట్లు, సబ్జెక్టులు మార్చారు. కానీ సీట్లు మారినా ఆ సిబ్బంది చేస్తున్న ఫీట్లు మారడం లేదు. పాత సీట్లలో చేయాల్సిన పనులే కొందరు చేస్తున్నారు. వీరి సంగతి తెలిసిన ఉన్నతాధికారి కూడా మిన్నకుండిపోతున్నారని, ఇది వారికి పరోక్షంగా సాయం చేయడమేనని ట్రెజరీ ఉద్యోగులు అంటున్నారు. అధికారాలు మార్చినా పాత పనులే చేస్తున్న వారి వల్ల కొత్తగా వచ్చిన ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

అంతా అయోమయం

రెండు నెలల కిందట జిల్లా ఖజానా శాఖలో చాలాకాలంగా ఒకే సీటులో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అకౌంటెంట్, సీనియర్ అకౌంటెంట్, సబ్ ట్రెజరీ అధికారి తదితర 30 మందికి స్థానచలనం చేశారు. అయితే వీరిలో చాలా మంది ఆ కొత్తగా కేటాయించిన సీట్లలో వారికి కేటాయించిన పనులు చేయడం లేదు. దీంతో మరికొంతమంది సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం ఉత్తర్వులను కూడా వారు బేఖాతరు చేస్తున్నారనే విమర్శలు

- మిగతా 2లో▸

అవినీతికి పరాకాష్ట

▶మొదటిపేజీ తరువాయి

పౌష్టికాహారం కాజేస్తున్నారు. వలస వెళ్లిన వారు, గ్రామంలో పూర్తిగా లేని వారి పేర్లతో, ఇతర దేశాలు, దేశంలోని వివిధ పట్టణాల్లో నివాసం ఉన్న వారి పేర్లు, ఉద్యోగుల పిల్లల పేర్లు రికార్డుల్లో నమోదు చేసుకొని ఆన్‌లైన్‌లో హాజరు పేరుతో భారీ దోపిడీకి పాల్పడ్డారు.

14 ఏళ్లుగా..

గ్రామస్తుల కథనం ప్రకారం అంగన్‌వాడీ కేంద్రం 14 ఏళ్లుగా తెరుచుకోవడం లేదు. కేంద్రంలో 15 మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఉన్నట్లు లెక్కలు చూపి అవకతవకలకు పాల్పడు తున్నారు. వీరికి ప్రతి నెల అందజేసే పౌష్టి కాహారం అందడం లేదు సరికదా, సరుకులు కూడా స్వాహా చేస్తున్నట్లు సమాచారం. కేంద్రంలో నెలవారీ హాజరు ముందుగానే పూర్తి చేయ డం ఆ కార్యకర్త అవినీతికి నిద ర్శనం. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన యువత 'సాక్షి'కి చెప్పడం 'సాక్షి' ఇంటింటా సర్వే చేపట్టింది. ఈ క్రమంలో కొత్త అంశాలు వెలుగులోకి వచ్చాయి.

అంతులేని అవకతవకలు

కేంద్రంలో వంట చేయడం అప్పుడప్పుడూ మాత్రమే జరు గుతోంది. కానీ ఇక్కడ ప్రతి రోజూ లబ్ధిదారులకు పౌష్టి కాహారం ఇస్తున్నట్లు నమోదు చేశారు. ఇక్కడ ఎనిమిది మంది గర్భిణులు, ఐదు మంది బాలింతలున్నట్లు గత ఎనిమిది నెలలుగా రికార్డుల్లో నమోదై ఉంది. గర్భిణుల్లో గుళిపల్లి రేణుక, పైల విజయలక్ష్మిలు గ్రామంలో ఉన్నప్పటికీ పౌష్టికాహారం అందించలేదు. మరడాన వేణమ్మ(విశాఖప ట్నం పరిధి గాజువాకలో నివాసం), శింగిరెడ్డి శిరీష(విశాఖ జిల్లా నక్కపల్లిలో నివాసం)లో ఉండడం విశేషం. బాలింతల జాబితాకి వస్తే పెద్దింటి లలిత గ్రామంలో ఉండగా శింగిరెడ్డి అనిత(హైదరాబాద్‌లో నివాసం), మరవాడన ఉమా (భర్త ఐఐటీ ప్రొఫెసర్ కావడంతో ఖరఖ్‌పూర్‌లో నివాసం), శింగిరెడ్డి సుమతి(విశాఖపట్నం–గాజువాకలో నివాసం), రెడ్డి సత్యవతి (ఈ గ్రామానికి చెందిన వ్యక్తి కాదు) ఇలా బయట నివాసం ఉన్న వారి పేర్లతో భారీగా సరుకులు దోపి డీకి పాల్పడుతున్న విషయం వెలుగుచూసింది.

పిల్లల విషయంలోనూ..

ఏడు నెలల నుంచి మూడేళ్లు నిండిన పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించాల్సి ఉంది. ఈ జాబితాలో మొత్తం 22 మంది చిన్నారుల పేర్లు రికార్డుల్లో నమోదయ్యాయి. వీరిలో సిం



పీఓ తనిఖీ సమయంలో గర్భిణులు, బాలింతలు,చిన్నారులు లేని దృశ్యం

గిరెడ్డి మోహిత్, శింగిరెడ్డి రిషిత, చింత శంకరరావు, మర డాన జస్వంత్, గాడి భరద్వాజ్, శింగిరెడ్డి జ్యోతిర్మయిలకు నెలలో ఒకటి, రెండు సార్లు టేక్‌హోమ్ రేషన్ ఇచ్చి అంగన్ వాడీ కార్యకర్త చేతులు దులుపుకుంటోంది. గంట తరుణ్(గ్రామంకాదు), శింగిరెడ్డి హాసినివేద (విశాఖపట్నంలో నివా సం), వేగిరెడ్డి సియా(లండన్ దేశంలో నివాసం), శింగిరెడ్డి బిందు, శింగిరెడ్డి బింద్యా (వీరిద్దరూ కవలలు–విశాఖపట్నం లో నివాసం), మరడాన కిరణ్మయి (విశాఖపట్నం గాజు వాక లో నివాసం), శింగిరెడ్డి చైతన్య (ఈ గ్రామం కాదు), శింగిరెడ్డి సుజిత్ (ఏడేళ్లుగా గ్రామంలో నివాసం లేరు), గాడి చరిత్ (విశాఖపట్నం–ఆరిలోవలో నివాసం), శింగిరెడ్డి యువరాజు(విశాఖపట్నం–గాజువాకలో నివాసం), మరిపి అభిజిత్ (బొబ్బిలి మండలం అలజంగి), నల్ల హేమలత (విశాఖపట్నం హెచ్‌బీ కాలనీ నివాసం), కల్యంపూడి శ్రీకీర్తి(హైదరాబాద్‌లో నివాసం), గేదెల మోనిష (విజయనగరం జిల్లా బాడంగి మండలం కూనాయివలసలోనివాసం), గాడి గీతాదీపిక (తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్‌లో ఉపాధ్యా యుడిగా గీతాదీపిక తండ్రి పనిచేయడంతో అక్కడ నివాసం), మరడాన లక్ష్మిప్రియ (విశాఖపట్నం గాజువాకలో నివాసం)లో ఉంటున్నారు. వీరి పేర్లను రికార్డుల్లో నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా హాజరు వేసుకొని సరుకుల స్వాహాకు పాల్పడుతున్నారు.

అలాగే 3–6 ఏళ్ల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ నిర్వహణ, భోజనం అందజేయాల్సి ఉంది. అయితే ఏదీ ఇక్కడ అమలు కావడం లేదు. మొత్తం 12 మంది ఉన్నప్ప టికీ జాబితాలో బోగస్ పేర్లుతో రికార్డు నమోదు చేసి అక్ర మార్జనకు పాల్పడుతున్నారు. మరడాన కార్తీక్, చింత లిఖిత ఈ ఇద్దరు చిన్నారులు మాత్రమే గ్రామంలో ఉన్నప్పటికీ వీరికీ ఎలాంటి పౌష్టికాహారం, ప్రీ స్కూల్ నిర్వహణ జర గడం లేదని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. బొంతు ఝాన్సీ (విశాఖపట్నం–గాజువాక), అంపిల్లి సింహాచలం(విశాఖపట్నం–మాధవధార), వేమిరెడ్డి నిత్య (లండన్ దేశం లో నివాసం), మరడాన తేజశ్వని(విశాఖపట్నం–గాజువాక లో నివాసం), గాడి మహిధర్(విశాఖపట్నం–హెచ్‌బీ కాల నీలో నివాసం), పెరుమాళి జశ్వంత్(విశాఖపట్నం–గోపాల పట్నంలో నివాసం), అంపిల్లి షన్ముఖ(కైకలూరు), శింగిరెడ్డి జినిత్ (విజయనగరంజిల్లా పూసపాటిరేగ), గాడి నర్తనకు మార్(తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్‌లో నివాసం), శింగిరెడ్డి షన్ముఖ(గ్రామం కాదు) ఇలాంటి పేర్లతో మాయా జాలం నడుస్తోంది. జనవరి నుంచి ఇప్పటి వరకు కంది పప్పు రెండుక్వింటాళ్లు, ఆయిల్ 140 లీటర్లు, ఆరువేల గుడ్లు, 322 లీటర్లు పాలు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు రికార్డులు చెబుతున్నప్పటికీ గ్రామంలో లబ్ధిదారులెవ్వరికీ అందడం లేదని చెబుతున్నారు.

యువత నుంచి వ్యతిరేకం...

గ్రామ యువత రగిలిపోతున్నారు. గత దశాబ్ద కాలం నుంచి కేంద్రం తెరవకుండా విధులు నిర్వహించినట్లు జీతం డ్రా చేయడం, సరుకులు స్వాహా చేస్తున్నారని, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో లక్షలాది రూపాయల సరుకులు దారి మళ్లిస్తున్నారని యువత గుంట్రెడ్డి హరీష్, జామి నరేష్, శింగిరెడ్డి అనంత్, గాడి సంతోష్, శింగిరెడ్డి అశోక్,శింగిరెడ్డి సత్యన్నారాయణ, జామి శివప్రసాద్, చింత ప్రసాద్ తదితరు లు గళమెత్తి అవినీతిని వెల్లడించారు. అంగన్‌వాడీ నిర్వహి స్తున్న భవనం కూడా ఆమె సొంత గృహమే. కార్యకలాపాలు నిర్వహించకుండా నెలనెలా అద్దె తీసుకుంటున్నారు. కూర గాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు ఏవీ వదల్లేదు.

కొసమెరుపు..

'సాక్షి' గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త అవినీతిపై దర్యాప్తు జరుగుతోందని వివరాలు తెలుసుకున్న ఐసీడీఎస్ సూపర్‌వై జర్ రత్నం హుటాహుటిన గ్రామానికి చేరుకోగా కేంద్రంలో ఒక్కరూ కూడా లేకపోవడం గుర్తించారు. ఈ విషయాన్ని వీర ఘట్టం ఐసీడీఎస్ పీఓ వి.రమాదేవికి తెలియజేయగా మరో గంటలో ఆమె కేంద్రం వద్దకు చేరుకొని అవకతవకలున్నట్లు వెల్లడించి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు నెలాఖరు వరకు రికార్డులో హాజరు పూర్తిగా వేసినట్లు, కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులెవరూ లేనట్లు గుర్తించారు. వంటలు వండడం లేదని, ప్రీ స్కూల్ ని ర్వ

ఒక్కరోజూ భోజనం పెట్టలేదు



కేంద్రంలో ఒక్కరోజూ భోజనం పెట్టలేదు. ఏ రోజూ సరుకులు కూడా ఇవ్వలేదు. ఏ రోజూ కేం ద్రం కూడా తెరవలేదు. సరుకులు స్వాహా చేస్తున్నారు.

– పైల విజయలక్ష్మి, గర్భిణి, కొత్తమరువాడ

మేమే కాపలా కాస్తున్నాం



అంగన్‌వాడీ కేంద్రం తెరవకపోవ డంతో చిన్నపిల్లలను మేమే ఇంటి వద్ద కాపలా కాస్తున్నాం. కేంద్రం తెరవకపోవడంతో పనులకు కూ డా వెళ్లలేకపోతున్నాం.

– మరడాన అప్పలనాయుడు, కొత్తమరువాడ

కేంద్రం ఎన్నడూ తెరవరు



అంగన్‌వాడీ కార్యకర్త కేంద్రాన్ని ఎన్నడూ తెరవదు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టి కాహారం ఏనాడూ వండలేదు. గ్రామంలో లేని వారి పేర్లతో మోసం చేస్తున్నారు.

– గాడి కృష్ణవేణి, సర్పంచ్, మరువాడ

సమగ్ర దర్యాప్తు

గ్రామంలోని అంగన్‌వాడీ కార్యకర్తపై సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తాం. అర్జెంట్ మెమో జారీ చేస్తాం. అవకతవక లు గుర్తించాం. కార్యకర్తపై చర్యలు తీసుకుంటాం.

– వి.రమాదేవి, సీడీపీఓ, వీరఘట్టం



పాఠశాలలో చింత లిఖిత

హించడం లేదని, సరుకులు లబ్ధి దారులకు ఇవ్వడం లేదని పలువురు యువకులు, లబ్ధిదారులు పీఓ దృష్టికి తేవడం కొసమెరుపు.

సీట్లు కొత్తవి.. ఫీట్లు పాతవి!

▶మొదటిపేజీ తరువాయి

ఉన్నాయి.

తనిఖీల్లోనూ అడ్డదారులే..

జిల్లా ఖజానా శాఖలో అనుభవం గల వారికి, కొన్ని సీట్లలో పనిచేసిన వారికి జిల్లాలో వివిధ ఉప ఖజానా కార్యాలయా ల్లో పలు విభాగాల ఫైళ్లను పరిశీలన కోసం పంపిస్తారు. ఈ పనులను నిర్దేశించిన అధికారులు కాకుండా ఆ స్థానం వదిలి వెళ్లిపోయిన వారే చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. పదేళ్ల కిందట ఒకరిద్దరు తనిఖీలకు వెళ్లి రెండు రోజుల లోపల పని పూర్తి చేసేవారు. ప్రస్తుతం ఈ తనిఖీలకు కనీసం నలుగురు వరకు వెళ్లి, నాలుగు రోజులు పాటు తాపీగా పని చేస్తున్నారని సబ్ ట్రెజరీ కార్యాలయం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా వెళ్తున్న వారికి ప్రభుత్వం నుంచి టీఏలు వస్తాయి. ఈ కక్కుర్తితోనే ఎక్కువ రోజులు తనిఖీలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తనిఖీలు చేశారో..?

ఈ తనిఖీల సమయంలో సబ్ ట్రెజరీ కార్యాలయం నుంచి అక్కడ సిబ్బంది నుంచి పెద్ద ఎత్తున వసూళ్లు చేస్తున్నట్టు ఆ సబ్ ట్రెజరీ అధికారులు ఆరోపిస్తున్నారు. తనిఖీలకు వెళ్లిన వారికి భోజనం, ఇతర సదుపాయాలతో పాటు, కనీసం రూ.20 నుంచి రూ.30వేల వరకు అక్రమంగా అందుతు న్నట్లు సమాచారం. ఈ నగదు ఆ సమయంలో సమకూర్చక పోతే, రికార్డులు సరిగా లేవని కొర్రీలు వేయడం, రిమార్కు లు చూపించడం వంటివి చేసి, చిన్నచిన్న లోపాలను పెద్దవి చేసి, అల్లరి చేస్తారని కూడా పలువురు తెలిపారు. ఈ పనికి ఉన్నతాధికారుల పేర్లు కూడా ఇష్టానుసారం వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల రెండు నెలలో కాలంలో ఆమదాలవలస, రణస్థలం, పాలకొండ, పలాస, సోంపేట, నరసన్నపేట తదితర సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో ఈ తనిఖీలు నిర్వహించారని చెబుతున్నారు.

'నా దృష్టికి రాలేదు'

సబ్ ట్రెజరీల తనిఖీల్లో అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆరోప ణలు తన దృష్టికి రాలేదని, ఎవరైనా సబ్ ట్రెజరీ అధికారులు ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని డీడీ నిర్మలమ్మ తెలిపారు. తనిఖీలకు సీట్లతో పనిలేని, సీనియర్లు, గతంలో అనుభవం ఉన్న వారిని పంపిస్తున్నామని అన్నారు. జిల్లా ఖజానా కార్యాలయంలో సేవలు అందరికి అందుతున్నా యని ఆమె పేర్కొన్నారు.

నిందితుడు చనిపోయాడా..?

కాశీబుగ్గ :

ఈ నెల 5వ తేదీన కాశీబుగ్గ పట్టణ నడి బొడ్డున క్రైమ్ కానిస్టేబుల్ రేణుకేశ్వరరావుపై కత్తులతో దాడి చేసినట్టు ఆరోప ణలు ఎదుర్కొంటున్న వారిలో ఒకరైన వంశీ బుధవారం అస్సోంలో ఓ నది కాలువలో శవంగా కనిపించాడని ప ట్టణమంతా వదంతులు వినిపిస్తున్నాయి. కాశీబుగ్గకు చెందిన వంశీ తల్లిదండ్రులకు దీనిపై ఇప్పటికే వాట్సాప్ ద్వారా ఫొటో లు అందాయని, వారు కూడా గుర్తించారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మృతదేహం అస్సోం ప్రభుత్వాస్పత్రిలో ఉందని, స్నేహితుల సాయంతో గురువారం సాయంత్రానికి పలాసకు పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిసింది. ఇన్ని రోజులు కనపడకుండా ఉన్న వంశీ చనిపోయాడనే వార్తలు రావడంతో ప్రజలంతా అవాక్కవుతున్నారు.

అంబేడ్కర్ వర్సిటీలో..

ర్యాగింగ్ కలకలం



- ఎల్ఎల్‌బీ విద్యార్థులతో ఎంబీఏ, ఎమ్‌కాం విద్యార్థుల ఘర్షణ
- ర్యాగింగ్ నియంత్రణ కమిటీ సభ్యుడిపై దాడి
- ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ నాగేశ్వరరావుకు ఫిర్యాదు
- నిజనిర్ధారణకు కమిటీ వేసిన వీసీ
- నిందితులను సస్పెండ్ చేస్తామని ప్రకటన

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ర్యాగింగ్ భూతం కలకలం రేపింది. వర్సిటీ వంశధార వసతి గృహంలో మంగళవారం రాత్రి ఎల్ఎల్‌బీ విద్యార్థులపై ఎంబీఏ, ఎంకాం విద్యార్థులు దాడి చేశారు. వసతిగృహంలో మంగళవారం రాత్రి ర్యాగింగ్‌పై జూనియర్, సీనియర్ విద్యార్థులకు ర్యాగింగ్ నియంత్రణ కమిటీ సభ్యులు (యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ మెంబర్స్) అవగాహన కల్పిస్తున్నారు. ఎల్ఎల్‌బీకి చెందిన విద్యార్థి మాట్లాడుతుండగా.. ఎంబీఏ, ఎం.కాం.కు చెందిన ఇద్దరు విద్యార్థులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. చినికి చినికి గాలివానలా మొదలైన ఘర్షణకు దారితీసింది. ఉద్రిక్త వాతావరణం ఏర్పడటంతో విద్యార్థులు, వసతిగృహం సిబ్బంది వారిని శాంతింపజేశారు. ఈ సంఘటనను న్యాయ విభాగం విద్యార్థులు వీడియో, ఫొటోలు తీశారు.

ఇన్‌చార్జి వీసీకి ఫిర్యాదు

వర్సిటీ వసతి గృహంలో ర్యాగింగ్ మితిమీరుతోందని, ర్యాగింగ్ నియంత్రణకు కృషిచేసే విద్యార్థులపై దాడులు అన్యాయమని వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్ గొలపల్లి నాగేశ్వరరావుకు ఎల్ఎల్‌బీ విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఘర్షణకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆయన ముందుంచారు. దీనిపై వీసీ కఠినంగా స్పందించారు. నిజనిర్ధారణ కమిటీ వేసి, సమగ్ర విచారణ చేయాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పెద్దకోట చిరంజీవిని ఆదేశించారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని, నిందితులను సస్పెండ్ చేస్తామని వెల్లడించారు. ర్యాగింగ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవటంతో పాటు నిఘా పెడతామని హామీ ఇచ్చారు.



ఇన్‌చార్జ్ వీసీ నాగేశ్వరావుకు సమస్య వివరిస్తున్న విద్యార్థులు

సీనియర్ల వేధింపులపై ఆవేదన

వర్సిటీలో సీనియర్ల వేధింపులపై జూనియర్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరగతులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇంకా ర్యాగింగ్ కొనసాగుతోందని, చదువుపై పూర్తిస్థాయి దృష్టి కేంద్రీకరించలేకపోతున్నామని వాపోతున్నారు. వర్సిటీలో రెండు వసతి గృహాల్లో ఈ సమస్య ఉంది. అయితే పురుషుల వసతి గృహంలో ర్యాగింగ్ ఎక్కువైంది. కొన్ని సందర్భాల్లో వీరి వేధింపులు తట్టుకోలేక కొందరు విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోతు న్నారు. అధికారుల పర్యవేక్షణ పూర్తిస్థాయిలో లేకపోవటం, ఉదాసీనంగా వ్యవహరించటంతో ర్యాగింగ్ బలపడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సర్క్యులర్‌ను సుప్రీంకోర్టు వెనక్కి తీసుకోవాలి

- విధులు బహిష్కరించిన న్యాయవాదులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: దేశ ఉన్నత న్యాయస్థానం 2012 కి ముందు ఉన్న కేసులు సత్వరం పరిష్కరించాలని ఇచ్చిన సర్క్యులర్‌ను వెనుక్క తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. జిల్లా బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో వీరు విధులు బహిష్కరించి.. కోర్టు ముందు నిరసన తెలిపారు. రెండు రోజుల పాటు విధులు బహిష్కరిస్తామని బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపు సత్యనారాయణ తెలిపారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు న్యాయవాదులు వ్యతిరేకులు కాదని స్పష్టంచేశారు. పాత కేసులు సత్వర పరిష్కారం చేయాలంటే సిబ్బంది, జడ్జీ, న్యాయసంస్థలు ఉండాల్సిందేనన్నారు. వీటిని సమకూర్చిన తర్వాత ఈ విధానం అమలులోకి తీసుకువస్తే కక్షిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.

ఎలుగుదాడి.. ఒకరికి తీవ్ర గాయాలు



అప్పలస్వామికి చికిత్స అందిస్తున్న వైద్యులు

మందస: మండలంలోని ఉద్దాన ప్రాంతమైన లోహరిబంద గ్రామానికి చెందిన బడ్డి అప్పలస్వామిపై ఎలుగుబంటి దాడి చేసింది. ఇందులో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయం తోటకు వెళ్లగా ఎలుగు దాడి చేసి చేయి, కాలును కొరికేసింది. ప్రాణభయంతో హాహాకారాలు చేయడంతో వదిలేసింది. తీవ్ర గాయాల పాలైన బాధితుణ్ని హరిపురం సామాజిక ఆస్పత్రిలో చేర్పించగా, సూపరిటెండెంట్ సూరాపు కృష్ణారావు, స్టాఫ్‌నర్స్ వై.అరుణ చికిత్స చేశారు. ఆయన పరిస్థితి విషమించడంతో పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

- కలెక్టర్ కె. ధనుంజయరెడ్డి

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల అభివృద్ధి మండలి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు పెండింగులో ఉంచొద్దని అన్నారు. రాపాకలోనూ, వి.కొత్తూరులోనూ పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలకు రాయితీగా రూ.33.51 లక్షలు అందించేందుకు అనుమతులు వచ్చాయన్నారు. టెక్కలి మండలంలోని రఘునాథపురం, రైస్‌మిల్లు, గార మండలంలోని అంపోలు వద్ద ఫిష్ నెట్ పరిశ్రమ, శ్రీకాకుళం సింగుపురంలో షైన్‌స్టోన్స్‌కు, పలాస మండలంలో కాజూ పరిశ్రమకు రాయితీ ఇచ్చామన్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, ఉప సంచాలకులు సి.హెచ్.గణపతి, తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

సారవకోట: అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడన్న భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం రాయఘడ జిల్లా కొత్తపేట గ్రామానికి చెందిన తమ్మినేని సాంబతో 2011 లో మండలం లోని బెజ్జి గ్రామానికి చెందిన తమ్మినేని వనజాక్షికి వివాహమైంది. కొన్ని రోజులుగా తనను అదనపు కట్నం కోసం నిత్యం శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని వనజాక్షి పోలీసులకు ఫిర్యాదు చేసిందని హెచ్‌సీ శ్రీనివాసరావు తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ఎందుకు చనిపోయింది?

- పార్వతి మృతదేహానికి పోస్టుమార్టం
- సెల్‌ఫోన్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు

పాతపట్నం: అనుమానాస్పద స్థితిలో మండలంలోని లాబర, పెద్దలోగిడి కొత్త గుడ్ల మామిడితోటలో మృతిచెందిన విద్యార్థిని అగదల పార్వతి (17) మృతదేహానికి పాతపట్నం సామాజిక ఆస్పత్రిలో బుధవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు ఆస్పత్రి వద్ద చేరుకుని విలపించారు. ఆమె మృతిపై అనుమానాలున్నాయని, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని గిరిజన సంఘ నాయకులు పోలీసులను కోరారు. పార్వతి స్నేహితులు, తోటి విద్యార్థులను పోలీసులు విచారిస్తున్నారు. మృతురాలి సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. సంఘటనా స్థలానికి ఎంపీపీ కొల్ల శారద, ఎంపీడీవో బి.చిన్నమ్ముడు గిరిజన నాయకులు పార్వతీశ్వరరావు, వాబయోగి, ఎంపీటీసీ సభ్యురాలు డి.రాజ్యలక్ష్మి, పెద్దలోగిడి సర్పంచ్ ధర్మాన ఉదయభాస్కర్ చేరుకుని పార్వతి తల్లిదండ్రులను పరామర్శించారు.

జీవిత ప్రయాణం ఆగిపోయింది

- బస్సులో తీవ్ర అస్వస్థతకు గురైన వృద్ధుడు
- భార్య ఒడిలోనే కన్నుమూత



దుర్యోదన మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య

మాటలకందని విషాదమిది! హృదయాన్ని కలిచి వేసే సంఘటన ఇది! ఆస్తమాతో బాధపడుతున్న భర్తను రక్షించుకునేందుకు భార్య చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సాయం కోసం ఎదురు చూస్తుండగానే ఆయన ఒక్కసారిగా భార్య ఒడిలోనే కుప్పకూలిపోయారు. ఈ విషాదకర సంఘటన బుధవారం జరిగింది.

రణస్థలం: విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం మెట్రో లగ్జరీ ఏసీ నాన్ స్టాప్ బస్సులో సేనాపతి దుర్యోధన (67), భార్య సావిత్రి ప్రయాణిస్తున్నారు. వీరికి విశాఖపట్నంలో బంధువులు ఉన్నారు. కొద్ది రోజుల క్రితం అక్కడికి వెళ్లారు. బుధవారం ఉదయం పర్లాకిమిడి వెళుతున్నారు. భర్తకు అకస్మాత్తుగా అస్తమా పెరిగిపోయింది. తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. బస్సు డ్రైవర్‌కు ఈ విషయం తెలియజేస్తే బస్సును రణస్థలం జంక్షన్‌లో అపి.. దగ్గరలో ప్రైవేటు ఆస్పత్రులు ఉంటాయని చెప్పి వాళ్లని దించేసి వెళ్లిపోయాడు. బస్సు దిగిన తర్వాత దుకాణం వద్దకు వెళ్లి కాసేపు సేద తీరుదామనుకున్నారు. అక్కడి వాళ్లని అడిగి ఆస్పత్రికి వెళదాం అని అనుకున్నారు. వారి ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఇలా అనుకునో లోపే భర్త కుప్పకూలిపోయారు. ఆమెకు ఏం చేయాలో తెలియలేదు. షాక్ నుంచి తేరుకుని చుట్టుపక్కల వారి కోసం కేకలు వేశారు. కానీ వీరు వచ్చేలోగానే ఘోరం జరిగిపోయింది. ఆయన అక్కడికక్కడే కన్నుమూశారు. భర్త మృతదేహం వద్ద ఆమె విలపిస్తున్న తీరు.. అందరినీ కలిచివేసింది. జె.ఆర్.పురంలో వారికి బంధువులు ఉండడంతో వారి సహాయంతో మృతదేహాన్ని పర్లాకిమిడి తరలించారు.

తిలక్‌నగర్‌లో చోరీ

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

పాతశ్రీకాకుళం: మండలంలో స్థానిక తిలక్‌నగర్‌లో మంగళవారం రాత్రి జరిగిన దొంగతనం బుధవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. ప్రత్యక్షసాక్ష్యులు, పోలీసుల కథనం ప్రకారం.. బీఎస్ఎన్‌లో ఉద్యోగం చేసి పదవీవిరమణ పొందిన రాజు ఇక్కడ నివసిస్తున్నారు. రాజు, ఆయన భార్య వారం రోజుల క్రితం బెంగళూరులోని బంధువుల ఇంటికి వెళ్లారు. ఇంట్లోకి దొంగలు చొరబడి దోచేశారు. లోపల నుంచి గెడపెట్టిన గేటును కిటీకీ అద్దంగుండా బద్దలుగొట్టారు. ఒక పీఠ సాయంతో దానిపై ఎక్కి గొళ్లెం పగలగొట్టారు. దానికి ముందుగా ఉన్న సేఫ్టీడోర్‌కు వేసిన తాళాలు పగలగొట్టేశారు. ఇలా ఇంట్లోకి చొరబడి వెనుక డోర్ నుంచి వెళ్లిపోయారని ప్రత్యేక్ష సాక్షుల సమాచారం. ఇంట్లో ఏఏ వస్తువులు పోయాయో, బంగారం, నగదు ఎంత పోయిందో ఇంకా తెలియాల్సి ఉంది. ఈ సంఘనపై బాధితుడి బంధువు కృష్ణ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, సంఘటనా స్థలానికి వచ్చిన ఎస్సై, సీఐలు వెంటనే వెనుదిరిగారు. దొంగతనానికి సంబంధించిన వివరాలు టౌన్ సీఐ, రూరల్ ఎస్సై గోప్యంగా ఉంచడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.



దొంగతనం జరిగిన ఇల్లు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మెళియాపుట్టి: మండలంలో మర్రిపాడు(సి) వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందులో టెక్కలికి చెందిన రిటైర్డ్ ఏఎస్ ఐ సుధాకరరావు, ఆయన భార్య పద్మ గాయపడ్డారు. మెళియాపుట్టి నుంచి ద్విచక్ర వాహనంపై వీరు ప్రయాణిస్తూ మర్రిపాడు(సి) వద్ద రోడ్డు గుంతల్లో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. సుధాకరరావుకు బలమైన గాయాలయ్యాయి. వీరిని వైద్యం నిమిత్తం టెక్కలి ఆస్పత్రికి తరలించారు.

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

బ్యూటీ పార్లర్లు, ఎరోబిక్ సెంటర్లు ఫోన్ నంబర్లు

శ్రీకాకుళం

సుధా బ్యూటీ క్లినిక్	9949026876
వనిత బ్యూటీ క్లినిక్	9246658633
స్వర్ణ బ్యూటీ క్లినిక్	8341022466
కింజల్ బ్యూటీ క్లినిక్	9603434899
సఖీ బ్యూటీ క్లినిక్	8500702528
సృజన బ్యూటీ క్లినిక్	9295165579
లతాస్ బ్యూటీ క్లినిక్	9848861888
వర్ణాస్ బ్యూటీ క్లినిక్	8500363292
వినీలా బ్యూటీ క్లినిక్	9059828222
శ్వేతా బ్యూటీ క్లినిక్	8519872170
వీఎల్‌సీసీ సెలూన్	221717

జిమ్స్

ఫిట్‌నెస్ జోన్(ఏసీ)	9866220334
ఫిట్‌నెస్‌జోన్ నాన్ ఏసీ	7382644425
బ్లిస్(ఏసీ) కిమ్స్ ఎదురు	9966301155
ఆదిత్య	8374747442

రాజాం

సహజ బ్యూటీ పార్లర్:	9966168377
ప్రతిభా బ్యూటీ పార్లర్	9014693766
చరిష్మా బ్యూటీ పార్లర్	9440954840
ఆదిత్య బ్యూటీ పార్లర్	8897854303
ఏంజెల్ బ్యూటీ పార్లర్	8500100144
సాయిచరిష్మ బ్యూటీ పార్లర్	9652884659
సాయిజ్యోత్స్న బ్యూటీ పార్లర్	9393372754
పూర్ణ బ్యూటీ పార్లర్	8096299987
రాజేశ్వరీ బ్యూటీ పార్లర్	8106690090

నరసన్నపేట

పరిమళ బ్యూటీ పార్లర్	7569116969
మూన్‌లైట్ బ్యూటీ పార్లర్	8688256868
డ్రీమ్స్ బ్యూటీ పార్లర్	9573978189
రోజ్ బ్యూటీ పార్లర్	7793915299

టెక్కలి

నేచురల్ బ్యూటీ పార్లర్	9440955610
హెర్బల్ బ్యూటీ పార్లర్	8790222214
డిగ్నిటీ బ్యూటీ పార్లర్	9391738122
ఎస్.ఎస్ బ్యూటీ పార్లర్	9493713793

ఆమదాలవలస

సౌందర్య బ్యూటీపార్లర్	94411 22876

ఎరోబిక్స్ (పలాస)

స్వాతి ఎరోబిక్స్	7799811279

అంబులెన్స్‌ల ఫోన్ నంబర్లు

ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు (శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉండే)

అప్పలరాజు	9441569470
మురళీ	9989299094
లక్ష్మణ	9951266889
చలపతి	9704505181
ఈకాంవెల్ అంబులెన్స్	08942–224142
రెడ్‌క్రాస్ అంబులెన్స్, శ్రీకాకుళం	08942–226555

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:


ఉచిత గదులు – 3 ఖాళీగా ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీగా ఉన్నాయి
రూ.100 గదులు – 15 ఖాళీగా ఉన్నాయి
రూ.500 గదులు – 5 ఖాళీగా ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– 250,
వసంతోత్సవం – 150 ఖాళీగా ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం– 200 ఖాళీగా ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామికి గురువారం తెల్లవారుజామున 4 గంటలకు మేలుకొలుపు, సుప్రభాతసేవ. అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాల భోగం, స్వామికి నిత్యపూజలు
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం,నిత్య ప్రసాద పంపిణీ
- 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ
- 8:30 గంటల నుంచి 11 గంటల వరకు అర్జిత సేవలు
- స్వామివారి క్షేత్ర పాలకులైన లక్ష్మీనరసింహ స్వామికి చందనపూజ
- మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్య అన్నదానం
- 12:30 నుంచి 1:30 వరకు మహానివేదనసేవ, మహారాజభోగం
- 2 గంటలనుంచి 3–30 వరకు స్వామి వారి పవళింపుసేవ
- సాయంత్రం ఆరు గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.
- 8 గంటలకు పవళింపుసేవ
- ఆలయ ఫోన్ నంబర్ : 08942 222421

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి గురువారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం, ప్రత్యేక పూజలు
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన
- ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల)
- మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు
- మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం
- మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన
- రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో గురువారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం
- మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం

బంగారం(24సి. 10గ్రా.)	29,650–00
బంగారం(22సి. 10గ్రా.)	27,200–00
వెండి (కిలో)	39,100–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 90	₹135	₹ 155

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
34.4 °	25.5 °

నేడు : ఉదయం వేడిగా ఉంటుంది. వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 30డి. కనిష్టం: 24డి.

రేపు : ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలంగా కావచ్చు. గరిష్టం: 32డి. కనిష్టం: 26డి.

శనివారం: ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. మధ్యాహ్నం వేడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 29డి. కనిష్టం : 25డి.

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బావ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

వంతెన.. సమస్యలు అంతేనా..?

1



1 బ్రిడ్జిపై గోతులమయమైన రోడ్డు

2 విద్యుత్ స్తంభాలకు అమర్చిన ఫ్యూజు బాక్సుల పరిస్థితి

3 బ్రిడ్జిపై పాదచారులు నడిచే పలకల దుస్థితి

3



శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ జంక్షన్ నుంచి ప్రారంభమయ్యే కొత్త బ్రిడ్జి పాతదైపోయింది. వంతెనపై రోడ్డు గోతులమయమైంది. పాదచారులు నడిచే మార్గంపై పలకలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. విద్యుత్ స్తంభాలకు ఉన్న ఫ్యూజు బాక్సులు భయాందోళన కలిగిస్తున్నాయి. బ్రిడ్జిపై ఉన్న వాటర్‌పైపులు లీకవుతున్నాయి. జిల్లాలోనే అత్యంత రద్దీగా ఉండి.. వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ వంతెనపై సమస్యల పరిష్కారానికి పాలకులు, అధికారులు చొరవచూపకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు, పాదచారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

- శ్రీకాకుళం న్యూకాలనీ

2



రహదారులు జలమయం



జలమయమైన పొట్టిశ్రీరాములు కూడలి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలో బుధవారం సాయంత్రం కురిసిన కుండపోత వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. కృష్ణాపార్కు, పొట్టి శ్రీరాములు కూడలి, డే అండ్ కూడలి, రైతుబజారు కూడలి, కిన్నెర థియేటర్ కూడలి, రామలక్ష్మణ కూడళ్లు నీటితో నిండిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

కామేశ్వరరావు సేవలు అభినందనీయం

శ్రీకాకుళం సిటీ: టీటీడీ తరఫున అభినందన సత్కారం అందుకున్న బరాటం కామేశ్వరరావును తెలుగు రచయితల వేదిక (తెరవే) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కారించారు. కామేశ్వరరావు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో తెరవే అధ్యక్ష, కార్యదర్శులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి, సభ్యులు పి.వెంకట్రావు, మంగిపూడి శ్రీనివాసరావు, చిరంజీవి, జగన్నాథం పాల్గొన్నారు.

ఓటు విలువ తెలియజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

- ప్రజలను వైఎస్సార్‌సీపీ కుటుంబంలో భాగస్వాములను చేయాలి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన

శ్రీకాకుళం అర్బన్:

ప్రజలకు ఓటు విలువ తెలియజేసి దానిని సద్వినియోగపరచుకునేలా ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నియోజకవర్గ బూత్ కమిటీలకు సంబంధించి శ్రీకాకుళం కార్పొరేషన్ బూత్ కమిటీ సమావేశాన్ని బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ నియోజకవర్గంలో 249 బూత్ కమిటీలు ఉన్నాయన్నారు. ఒక్కో బూత్ కమిటీకి కన్వీనర్ తోపాటు 10మంది కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి సభ్యుడు ఓటరు జాబితాను పరిశీలించి ఓటు హక్కును వినియోగించేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. వచ్చే నెల 4న నవరత్నాల సభ ఉంటుందన్నారు. అనంతరం బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశం ఉంటుందని చెప్పారు. ప్రతి బూత్ కమిటీ కన్వీనర్‌కు 4 ప్రచార కిట్లు, పాంప్లెట్స్ అందజేస్తామని తెలిపారు. నవరత్నాల స్లిప్‌లు, పార్టీ విజిటింగ్ కార్డులు అందజేసి వైఎస్సార్ కుటుంబంలో భాగస్వాములు కాగలరని తెలియజేసి వారికి మిస్డ్ కాల్ ఇచ్చేలా కోరాలన్నారు. వారు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే వారి నంబరు కేంద్ర పార్టీ కార్యాలయంలో నమోదు అవడంతోపాటు తక్షణం జగనన్న మాటల్లో వాయిస్ కాల్ వస్తుందన్నారు. ఈ బాధ్యతను బూత్ కమిటీ సభ్యులు సమర్థంగా నెరవేర్చాలన్నారు.

సమావేశంలో పార్టీ నేతలు ఎం.వి.పద్మావతి, అంధవరపు వరహానరసింహం(వరం), అంధవరపు సూరిబాబు, చల్లా రవికుమార్, మామిడి శ్రీకాంత్, డాక్టర్ పైడి మహేశ్వరరావు, ఎన్ని ధనుంజయ్, మండవిల్లి రవి, శిమ్మ రాజశేఖర్, కోణార్క్ శ్రీను, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, సాధు వైకుంఠరావు, చల్లా అలివేలు మంగ, గుడ్ల మల్లేశ్వరరావు, తంగుడు నాగేశ్వరరావు, జె.ఎం.శ్రీనివాస్, పలువురు మాజీ కౌన్సిలర్లు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు దోహదం



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు ఎంతగానో దోహదపడతాయని ఏవీఎన్ ఎంహెచ్‌స్కూల్ హెచ్ఎం పి.ఇందిరామణి అన్నారు. బుధవారం పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పు త్రినాథరావు, ఉరిటి రామనాథరావు, ఆర్.వెంకటేశ్వరరావు, ఎ.చిన్నరాజు, డీవీఆర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా రికార్డుల నిర్వహణ



మాట్లాడుతున్న డ్వామా ఫైనాన్స్ మేనేజర్ గోపాలకృష్ణ

గార: ఉపాధి హామీ పథకంలో భాగంగా రికార్డులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని డ్వామా ఫైనాన్స్ మేనేజర్ వి.వి.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో తప్పనిసరిగా ఏడు రికార్డులు, మండల స్థాయిలో 13 రికార్డులు నిర్వహించాలని సూచించారు. ఎంబుక్ నమోదు, రికార్డుల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ పక్కి కాంతారావు, ఏపీఓ సీహెచ్ నారాయణరావు, నారం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చట్టాలపై వ్యాసరచన పోటీలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో బుధవారం నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు ర్యాగింగ్ చట్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.శ్యామలాదేవి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. సీహెచ్ హరికృష్ణ(ప్రభుత్వ డిగ్రీ కళాశాల), బి.సాయికృష్ణ(హెచ్‌పీఎన్), పి.నీలవేణి(హెచ్‌పీఎన్) తొలి మూడు స్థానాలు సాధించారు.





పాడి-పంట

ఉలవ సాగు ఎంతో బాగు



సాగులో ఉన్న ఉలవ పంట

- వరికి ప్రత్యామ్నాయం..
- ప్రస్తుత వాతావరణం అనుకూలం
- సీనియర్ శాస్త్రవేత్త టీఎస్ఎస్‌కే పాత్రో

విజయనగరం ఫోర్ట్:

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాన పంటలకు ప్రత్యామ్నాయంగా ఉలవ పంటను వేసుకోవడం ఉత్తమమని వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త టీఎస్ఎస్‌కే పాత్రో తెలిపారు. ప్రస్తుత వాతావరణం ఉలవ పంటకు అనుకూలమని చెప్పారు. ఈ నేపథ్యంలో సాగుకు సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించారు.

నేలలు: చల్కా, ఎర్ర, నల్లరేగిడి, నేలలు అనుకూలం. మురునీరు నిల్వ ఉండే నేలలు పనికిరావు.

విత్తనశుద్ధి: కిలో విత్తానానికి గ్రాము కార్బండజిమ్ మందు చొప్పన కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తన రకాలు:

పీడీఎం1: ఈ రకం పంట కాలం 105 రోజులు. ఎకరానికి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు బూడిద తెలుపు రంగులో ఉంటాయి.

పీజెడ్ఎం–1: ఈరకం పంటకాలం 90 నుంచి 95 రోజులు. ఎకరానికి 6 క్వింటాల్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు నలుపు రంగులో ఉంటాయి.

సీహెచ్‌జీ–62: ఈరకం పంట కాలం 85 రోజులు. ఎకరానికి 6 నుంచి ఆరున్నర క్వింటాల్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు నలుపు రంగులో ఉంటాయి

సీహెచ్‌జీ–9: ఈ రకం పంటకాలం 90 నుంచి 100 రోజులు. ఎకరానికి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు బూడిద తెలుపు రంగులో ఉంటాయి పల్లాకు తెగులును తట్టుకుట్టుంది.

నేల తయారి: ఖరీఫ్‌లో మొదటి పంట కోసిన తర్వాత తగినంత తేమను చూసుకుని , భూమిని నాగిలితో ఒకసారి, గొర్రుతో రెండు సార్లు మెత్తగా దున్ని నేలను తయారు చేసుకోవాలి.

విత్తనం, విత్తేదూరం: గొర్రుతో వరుసులలో విత్తే పద్ధతిలో ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనం అవసరం. ఎద జల్లే పద్ధతితో 12 నుంచి 15 కిలోల విత్తనం సరిపోతుంది. వరుసల మధ్య 30 సెం.మీ, మొక్కల మధ్య 10 సెం.మీ దూరం పాటించాలి.

ఎరువులు: ఎకరాకు 4 కిలోల నత్రజని, 10 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను ఆఖరి దుక్కిలో విత్తే ముందు వేసుకోవాలి.

అంతరకృషి: విత్తిన 25 నుంచి 30 రోజుల మధ్య నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు గొప్పు చేసి కలుపు నివారణ చేసుకోవాలి.

సస్యరక్షణ:

కాయతొలుచుపురుగు: ఈ పురుగు పూత మరియు పిందె ఏర్పడే సమయంలో పంటకు నష్టం కలుగుజేస్తుంది. దీని నివారణకు లీటర్ నీటిలో రెండు ఎం.ఎల్ ఎండోసల్ఫాన్ కలిపి పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: వాతావరణంలో అధిక తేమ ఉండి రాత్రి, పగటి ఉష్ణోగ్రతలలో ఎక్కువ వ్యత్యాసం ఉన్నప్పుడు ఈ తెగులు ఆశిస్తుంది. దీని నివారణకు లీటరు నీటికి గ్రాము కార్బండజిమ్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

ఎరువుల డీలర్లకు కెమిస్ట్రీ డిగ్రీ తప్పనిసరి

- ఆత్మ పీడీ ప్రమీల

రాజాం రూరల్ : ఎరువులు, పురుగు మందులు విక్రయించే డీలర్లు డిగ్రీలో కెమిస్ట్రీ సబ్జెక్టు పాసైన వారు ఉండాలని ఆత్మ పీడీ డాక్టరు డీ ప్రమీల సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద బుధవారం రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాలకు చెందిన క్రిమిసంహారక మందుల దుకాణాలకు సంబంధించిన డీలర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పురుగు మందులు, ఎరువుల షాపులకు సంబంధించి విక్రయాలపై దృష్టిసారించామన్నారు. ఏయే పంటలకు, ఏయే తెగుళ్ల వస్తాయి, ఏ మోతాదులో మందులు వాడాలి, ఎవరికి వీటిని విక్రయించాలి అనే అంశంపై అవగాహన కల్పించామన్నారు. ఈ పాస్ యంత్రాలను కూడా అందించామన్నారు. రైతులకు సబ్సిడీ పరికరాల అంశాలను తెలియజేయడమే కాకుండా, రాయితీపై మందులను సక్రమంగా అందించాలని ఆదేశించారు. అనంతరం శ్రీకాకుళం డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టరు సురేష్‌కుమార్, డాక్టరు చిట్టిబాబు, కేవీకే శాస్త్రవేత్త డాక్టరు జగన్నాథం, విజయనగరం డాట్ సెంటర్ శాస్త్రవేత్త శ్రీనివాసరావు, జేడీ క్యూసీ ఇన్‌స్పెక్టరు అజయ్‌కుమార్ తదితరులు 50 మందికి ఆత్మ పర్యవేక్షణలో శిక్షణ ఇచ్చారు. పలు అనుమానాలను, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం ఏడీ సీహెచ్ వెంకటరావు, రాజాం, సంతకవిటి, రేగిడి, వంగర మండలాల ఏవోలు బీ రవికుమార్, జీ రంగారావు, మధుసూదనరావు, బాబ్జి, ఏఈవోలు విజయలక్ష్మి, అప్పారావు, నైరా వ్యవసాయ కళాశాల స్టూడెంట్‌లు, ఎంపీఈఓలు పాల్గొన్నారు.



డీలర్ల శిక్షణలో మాట్లాడుతున్న ఆత్మ పీడీ ప్రమీల

28న నాక్ శిక్షణ ప్రారంభం

సీతంపేట: ఇంజినీరింగ్ పనులపై ఇంజినీరింగ్, డిప్లొమా చేసిన గిరిజన విద్యార్థులకు నాక్ ఆధ్వర్యంలో పీఎంఆర్‌సీలో ఈనెల 28న ప్రత్యేక శిక్షణ ప్రారంభంకానుందని ఐటీడీఏ పీవో ఎల్ శివశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న, చేసుకోని విద్యార్థులు ఆ రోజున తమ సర్టిఫికేట్లతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు ఐటీడీఏ టోల్ ఫ్రీ నంబర్ 18004259855 సంప్రదించాలని పేర్కొన్నారు.

హక్కుదారుడి భూమి విక్రయంపై ఫిర్యాదు

రణస్థలం: మండలంలోని వరిశాం రెవెన్యూ పరిధిలో తన జిరాయితీ భూమి 2.22 ఎకరాలను ముగ్గురు వ్యక్తులు అరబిందో ఫార్మా కంపెనీకి 2015లో విక్రయించడంపై తహసీల్దారు కే శ్రీరాములకు బుధవారం పాకలపాటి వెంకటరమణరాజు ఫిర్యాదు చేశాడు. 2000లో సదరు భూమిని హక్కుదారుడు కొనుగోలు చేశాడు. ఇటీవల ఆన్‌లైన్‌లో సర్వే నంబర్లు సరిచూడగా అరబిందో ఫార్మా కంపెనీ పేరున వస్తోందని బాధితుడు వాపోయాడు. దీనిపై అన్ని పత్రాలు కలిగియున్నానని విన్నవించాడు. ఈ మేరకు స్పందించిన తహసీల్దారు ఉన్నతాధికారులకు తెలియజేస్తానని, బోగస్ పట్టాలతో అమ్మేసిన ముగ్గురు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



బాధితుడి రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దారు

రెండో విడత కౌన్సెలింగ్‌కు 20 మంది హాజరు

ఎచ్చెర్ల క్యాంపస్: ఏపీ ఎంసెట్ – 2017 బైపీసీ స్ట్రీం రెండో విడత కౌన్సెలింగ్‌కు 20 మంది విద్యార్థులు హాజరయ్యారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ సహాయ కేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలనకు బుధవారం తొమ్మిది మంది, మంగళవారం 11 మంది హాజరయ్యారు. ఈ కౌన్సెలింగ్ ద్వారా బీఫార్మసీ, బయోటెక్నాలజీ, ఫార్మాడీల్లో ప్రవేశాలు లభిస్తాయి. మొదటి విడత కౌన్సెలింగ్‌లో 340 మంది, రెండో విడత 20 మంది, మొత్తం 360 మంది విద్యార్థులు ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరయ్యారు. గురువారం సాయంత్రం ఎలాట్‌మెంట్లు ప్రకటించనున్నారు. ఈ కౌన్సెలింగ్‌ను అధ్యాపకుడు డీ మురళీకృష్ణ పర్యవేక్షించారు.

న్యూక్లియర్ పవర్ ఎంతో సురక్షితం

- మీడియా సొల్యూషన్ కంపెనీ అవగాహన

లావేరు: న్యూక్లియర్ పవర్ ఎంతో సురక్షితమైనదని ముంబయికు చెందిన మీడియా సొల్యూషన్ కంపెనీ సీఆర్పీలు సంజీవురావు, శేఖర్ తెలిపారు. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో మీడియా సొల్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో లావేరు గ్రామంలో బుధవారం న్యూక్లియర్ పవర్‌పై ప్రజలకు సంచార వాహనం ద్వారా అవగాహన కల్పించారు. న్యూక్లియర్ పవర్ ఎలా తయారవుతుంది, న్యూక్లియర్ పవర్‌పై అపోహలు గురించి చిత్రపటాలు, టీవీ ద్వారా సీఆర్పీలు వివరించారు. దీన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ కొరత ఉండదని, స్థానికులకు మంచి ఉద్యోగాలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మీసాల వెంకటరమణ, తహసీల్దారు బందరు వెంకటరావు, ఆర్ఐ జీ రత్నకుమార్, లావేరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు లంక నారాయణరావు, ఎస్ఏ అప్పలరాజు, నడిమింటి చార్లెష్, మాజీ ఎంపీటీసీ పల్లంట్ల చిట్టి పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిని ఒక క్రీడాకారిణి

- కేజీబీవీలో కొత్త విధానానికి సన్నద్ధం
- ప్రతి విద్యార్థినికీ స్పోర్ట్స్ షూ పంపిణీ
- ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు

రాజాం: జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొత్త విధానానికి అధికారులు శ్రీకారం చుడుతున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలనే నిర్ణయంతో ప్రతి విద్యార్థినికి స్పోర్ట్స్ దుస్తులతో పాటు ట్రాక్‌షూ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని 32 కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి 6,423 మంది విద్యార్థినుల వివరాలను సేకరించినట్లు రాజీవ్ విద్యామిషన్ అధికారులు తెలిపారు. ఈ విద్యార్థినిలకు సంబంధించి సరిపడా క్రీడా దుస్తుల నిమిత్తం జిల్లా ప్రాజెక్టు కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించామని అధికారులు తెలిపారు.

స్పోర్ట్స్ కిట్‌లు కూడా

జిల్లాలో మొత్తం 32 కేజీబీవీ పాఠశాలలు ఉండగా 31 పాఠశాలలకు పక్కా భవనాలు ఉన్నాయి. ఒక్క కవిటి మండలంలో మాత్రమే వేరే భవనంలో కేజీబీవీ పాఠశాల నడుస్తోంది. 28 కేజీబీవీ పాఠశాలలకు పక్కా మైదానాలు ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ మైదానాల్లో గేమ్స్‌తోపాటు అథ్లెటిక్స్‌కు సంబంధించి ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలోని ఎంత మంది విద్యార్థినులు ఉంటే వారందరికీ ట్రాక్‌షూ అందించడంతోపాటు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 6వ తరగతి నుంచే ప్రతి విద్యార్థిని క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో కూడా క్రీడల్లో పాల్గొనేటట్లు చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. బాగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను స్పోర్ట్స్ పాఠశాలలు, కళాశాలలకు పంపిస్తామని తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా పీఈటీల కొరత లేకుండా చర్యలు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ నెల నుంచి ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిపారు.

క్రీడల్లో రాణించాలి



ప్రతి విద్యార్థినికి చదువుతోపాటు ఆరోగ్యం చాలా అవసరం. విద్యార్థినుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలను స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ తీసుకుంటున్నారు. ఈ మేరకు ప్రతి విద్యార్థినికి స్పోర్ట్స్ డ్రస్సులతోపాటు షూస్ అందిస్తున్నాం. జిల్లాలో 6,423 మంది విద్యార్థులకు సంబంధించి వివరాలను ఎస్‌పీడీకి పంపించాం. వచ్చే నెలలో ఈ షూస్ రావొచ్చు.

- ఎం.భారతి, జీసీడీఓ, శ్రీకాకుళం



కేజీబీవీలోని విద్యార్థులు

రంగులకే పరిమితమైన గుడ్లు

- ఆందోళనలో విద్యార్థులు



కుళ్లిన కోడిగుడ్లు

సీతంపేట: మధ్యాహ్న భోజన పథకంలో అక్రమాలను అరికట్టడానికి తామే రంగులు వేసి కోడిగుడ్లు సరఫరా చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో నాణ్యత లేని, కరిగిపోయిన గుడ్లు సరఫరా చేస్తూ చేతులు దులుపుకుంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పథకంలో స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలకు కుళ్లిన కోడిగుడ్లు సరఫరా చేస్తుండడంతో విద్యార్థులు తినడానికి ముందుకు రావడంలేదు. వారం రోజులుగా ఇటువంటి గుడ్లు రావడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. ఆరవ తరగతి నుంచి పదవ వరకు సుమారు 85 మంది విద్యార్థులు ఇక్కడ మధ్యాహ్న భోజనం చేస్తుంటారు. వారానికి మూడు కోడిగుడ్లు మెనూతో ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయి. అయితే సరఫరాదారుడు కుళ్లిన కోడిగుడ్లు సరఫరా చేయడంతో అవి వృథాగా పోతున్నాయి తప్ప వండలేని పరిస్థితి ఉందని విద్యార్థులు చెబుతున్నారు. సరఫరా చేసే సంబంధిత కాంట్రాక్టర్‌కు చెప్పినా గుడ్లు వేసి వెళ్లిపోతున్నారని మధ్యాహ్న భోజనం వండేవారు చెబుతున్నారు. ఈ విషయమై హెచ్‌ఎం ప్రవీణ్ మాట్లాడుతూ ఈ కోడిగుడ్లు మధ్యాహ్న భోజనంలో ఉపయోగించొద్దని సిబ్బందిని ఆదేశించామన్నారు.

నేడు వీఆర్‌ఏల ధర్నా

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తున్నామని వీఆర్‌ఏ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.అప్పలస్వామి తెలిపారు. శ్రీకాకుళం నగరంలో స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇందులో అప్పలస్వామి మాట్లాడుతూ.. 25వ తేదీ నుంచి అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతులిచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. వీఆర్‌ఏలకు రేషన్ సరకులు ఇవ్వకుండా కార్డులు తొలగించిన ఘనత టీడీపీకే ఉందన్నారు. ఈ సమావేశంలో వీఆర్ ఏల సంఘం జిల్లా నాయకులు సి.హెచ్. రామరాజు, బి.మిన్నారావు, పి.అసిరయ్య, బి.మన్మథరావు పాల్గొన్నారు.

సమాచారహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

- టెక్కలి ఆర్డీఓ ఎం.వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేశ్వరరావు

మందస: ప్రజలకు ప్రభుత్వం కల్పించిన ఆయుధమే సమాచారహక్కు చట్టమని, దీంతో పారదర్శకత ఏర్పడిందని టెక్కలి ఆర్డీఓ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ అధికారులు, సంబంధిత శాఖల పీఐఓలకు మందస మండలంలోని కుంటికోట సమీపంలోని వైటీసీ(గిరిజన యువత శిక్షణా కేంద్రం)లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఇందులో పాల్గొన్న ఆర్డీఓ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేయవద్దని హితవు పలికారు.

ఆర్‌టీఐ చట్టం కింద దరఖాస్తుదారులకు పూర్తి సమాచారం అందిస్తేనే ఈ చట్టానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. సమాచార హక్కు చట్టంతో ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెరిగిందన్నారు. కొన్నిసార్లు ఈ చట్టంతో వేధింపులు కూడా ఉన్నాయన్నారు. ఈ చట్టంపై పూర్తిగా అవగాహన ఏర్పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డీ జిల్లా మేనేజర్ సిరిమంతి మోహనరావు, ఐతం కళాశాల డీన్ ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, రిటైర్ తహసీల్దార్ ఎస్ఆర్ రవీంద్రనాథ్ శిక్షణ ఇచ్చారు.

ప్రజాసేవలోకి రావడం అభినందనీయం

- జిల్లా ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ


శ్రీకాకుళం సిటీ: జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ అధికారులుగా (సీపీవో)లుగా విద్యార్థులు ముందుకువచ్చి ప్రజాసేవలో భాగస్వాములవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ సీఎం త్రివిక్రమ వర్మ అన్నారు. బుధవారం స్థానిక గ్రాండ్ హోటల్‌లో శ్రీకాకుళం డీఎస్పీ కె.భార్గవరావు నాయుడు ఆధ్వర్యంలో సీపీవోల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో శివాణీ, గాయత్రీ, సన్‌డిగ్రీ, విద్యాదరి, ఆదిత్య, కాలేజీ, రూరల్ ప్రాంతాల్లో కాలేజీ విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ.. చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో సీపీవోలు ఏర్పాటుచేయగా, సత్ఫలితాలు వచ్చాయన్నారు. అందుకే ఈ విధానాన్ని జిల్లాలోని పలాస–కాశీబుగ్గ, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో అమలు చేస్తున్నామన్నారు. సీపీవోల వల్ల ప్రజా సమస్యలపై అవగాహన, పరిజ్ఞానం వస్తుందన్నారు. రాత్రి వేళల్లో బీట్లు, పెట్రోలింగ్ విధుల్లో గుర్తింపు కార్డులు, డ్రస్‌కోడ్‌లు ఇస్తామన్నారు. కాగా, సిటీ ట్రాఫిక్ రెగ్యులైజేషన్‌కు ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ లక్ష్మణరావు; హైవే ట్రాఫిక్‌కు ఏఎస్ఐ ప్రసాదరావు; రాత్రి వేళల్లో బీట్లు, పెట్రోలింగ్‌కు ఏఎస్ఐ వెంకట్రావు; ఇన్‌డోర్ రిసెప్షన్ డ్యూటీలు, కంట్రోల్‌రూం, ఈ కాప్స్‌లకు మహిళా హెచ్‌సీఎం జగదాంబను నియమించామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాణీ కాలేజీ డైరక్టర్ వెంకట్రావు, సీఐలు తిరుపతిరావు, విష్ణులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ త్రివిక్రమవర్మ



తిరుపతి చేతిలో పామాయిల్ కాయలతో రూపుదిద్దుకున్న గణేశుడు



వనమూలికలతో తయారుచేసిన దుర్గాదేవి

కళల గణపతి కేరాఫ్ తిరుపతి

కవిటి:

మట్టి గణపతిని పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి అంటూ వారం రోజులుగా పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి అందరికీ తెలుసు. కానీ ఐదారేళ్లుగా బైరి తిరుపతిరావు నినాదాలు తగ్గించి మౌనంగా తన బొమ్మలతోనే సమాజానికి సందేశాలు ఇస్తున్నారు. బొరివంకకు చెందిన బైరి తిరుపతిరావు ప్రస్థానం స్ఫూర్తిదాయకం. అంతకుమించి ఆసక్తికరం. పేదరికంలో పుట్టిన తిరుపతికి కళలంటే చాలా మక్కువ. 2000లో ఆయన ఈ రంగంలోకి అడుగు పెట్టారు. కడుపు నింపుకోవడంతో పాటు మనసారా పనిచేసేలా ప్రవృత్తినే వృత్తిగా ఎంచుకున్నారు. బొరివంక బాలగణపతి యూత్ ఆవిర్భావం తిరుపతిలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. 2012లో గణేష్ ఉత్సవాలకు పర్యావరణానికి మేలు చేకూర్చే గణపతి విగ్రహం తయారీ చేయాలనే కొత్త ఆలోచనకు బీజం పడింది. అదే ఏడాది ఉదానం ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి కాయలతో 2012లో నారికేళ గణపతిని తయారు చేసి పలువురు మన్ననలు పొందాడు. అనంతరం 2013లో నలుగు పిండితో నలుగు వినాయకుడు, 2014లో వరి విత్తనాలతో తయారుచేసిన వరినారు వినాయక విగ్రహాలు ఔరా అనిపించాయి. 2015లో భారతీయ వైద్యానికి మూలస్తంభం వంటి ఆయుర్వేదం ప్రాధాన్యత అందరికీ తెలిసేలా వనమూలికా వినాయకుడిని తయారు చేశారు. గత ఏడాది 2016 ఏదో కొత్తదనం ఉండాలని తపిస్తూ పామాయిల్ కాయలను వినియోగించి పామాయిల్ గణేశుడి విగ్రహాన్ని తయారు చేసి శభాష్ అనిపించుకున్నారు. ఈ ఏడాది కూడా కొత్తగా ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన కళలతో తాను సంతృప్తిగా పనిచేయడమే కాకుండా పది మందికీ ఉపాధి కల్పిస్తున్నారు. ఈయన వనమూలిక వినాయకుడి విగ్రహాన్ని తయారు చేసిన తర్వాత శ్రీకాకుళంలో ఓ ఆయుర్వేద వైద్యుడు తిరుపతిరావును పిలిచి వనమూలికలతో దుర్గా విగ్రహాన్ని శ్రీకాకుళంలో అదే ఏడాది ఏర్పాటుచేయించారు. ఈ విగ్రహాన్ని స్థానిక ఎంపీ రామ్మోహన్‌నాయుడు సైతం దర్శించి ప్రశంసించడంపై తిరుపతిరావు ఎంతో సంతోషించారు. ఇప్పటికే తిరుపతి తయారుచేసిన రెండు విగ్రహాలు రెండేళ్లలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాయి.



నలుగుపిండితో తయారు చేసిన విగ్రహం



వరినారుతో తయారు చేసిన వినాయకుడు



వనమూలికలతో తయారుచేసిన ఆయుర్వేద గణపతి



కుటుంబసభ్యులతో తిరుపతి



2012లో తయారు చేసిన నారికేళ వినాయకుడు



ఈ ఏడాది గణేష్ ఉత్సవాలకు తిరుపతి చేతిలో సిద్ధమవుతున్న గణనాథుడు

ప్రభుత్వ బడిలో

స్వచ్ఛ ఉత...



జలుమూరు:

ప్రభుత్వ బడుల్లో చీపుళ్లు కదిలే కార్యక్రమానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. స్వచ్ఛత కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టడానికి స్వచ్ఛ ఉత్సవాలను నిర్వహించనున్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛ 'పఖ్వాడ' అమల్లో భాగంగా ప్రభుత్వం స్వచ్ఛ విద్యాలయ ఉద్యమానికి సిద్ధమైంది. సెప్టెంబరు ఒకటి నుంచి 15 వరకూ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు.

- ప్రతి పాఠశాలలో ఈ ఉత్సవాలు నిర్వహించేలా క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేశారు.
- ఉత్సవాల నిర్వహణకు సంబంధించి స్వచ్ఛ విద్యాలయంపై తయారు చేసిన ప్రేరణాత్మకమైన వీడియోలు, ప్రతిజ్ఞ, ఆరు రకాలు పాటలు, పాఠశాలలో నిర్వహించాల్సిన రోజువారీ కార్యక్రమాల వివరాలను ఇప్పటికే విడుదల చేశారు.
- ప్రజా ప్రతినిదులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో స్వచ్ఛ విద్యాలయం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- పాఠశాలలో వన మహోత్సవం, పరిశుభ్రత, దాతల సహకారంతో నీటి సదుపాయం కల్పించే చర్యలు తీసుకుంటారు.
- విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండల స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించనున్నారు.
- ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రతి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించి ఆ కార్యక్రమ నిర్వహణపై నివేదికలు, ఫొటోలు అందజేయాలని సర్వశిక్ష అభియాన్ పీఓ త్రినాథరావు వెల్లడించారు.

☛ సెప్టెంబరు ఒకటిన ...
శాల విద్యార్థులకు జెడ్పీ...
సీల్డార్, ఎంఈఓ, స్కూల్ ...
యులతో సమావేశాలు, ...



ఆట...

● హోరాహోరీగా సాగిన ...

సీతంపేట:

జిల్లాలోని 47 ఆశ్రమ పాఠశాలలు, 4 గురుకుల పాఠశాలలకు గత నాలుగురోజులుగా సీతంపేట, మెళియాపుట్టి, మందస క్లస్టర్ల పరిధిలో జరిగిన గిరి ఒలిపిక్ క్రీడలు బుధవారంతో ముగిశాయి. ఫైనల్ విజేతల వివరాలను సంబంధిత అధికారులు విడుదల చేశారు. వీరికి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేయనున్నారు.



షాట్‌పుట్ వేస్తున్న బాలిక

సీనియర్ బాలికల విభాగంలో...

కబడ్డీలో సీతంపేట ఏపీఆర్ విన్నర్‌గాను, బీంపురం ఆశ్రమపాఠశాల రన్నర్‌గా నిలిచింది. ఖోఖోలో సీతంపేట ఆశ్రమపాఠశాల, హడ్డుబంగి, వాలీబాల్‌లో సీతంపేట, పూతికవలస, షటిల్ బ్యాడ్మింటన్‌లో బందపల్లి, సీతంపేట, ఆర్చరీలో పట్టులోగాం, సీతంపేట ఆశ్రమ పాఠశాల, వెన్నెలవలసలు విజేతలుగా నిలిచాయి. అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో బి.అమృత(భీంపురం), బి.సునీత(పూతికవలస), ఎస్.మౌనిక (ఏపీఆర్ సీతంపేట), 400 మీటర్ల పరుగు పందెంలో ఎస్.భాగ్యలక్ష్మి (ఏపీఆర్ సీతంపేట), బి.అమృత(బీంపురం), ఎస్. గాయిత్రి(హడ్డుబంగి), లాగ్ జంప్‌లో కె.శ్రీదేవి(బందపల్లి), బి.సునీత(పూతికవలస), బి.అమృత(భీంపురం), షాట్‌పుట్‌లో కె.శ్రీదేవి,కె.హరిక (బందపల్లి), ఎస్.రాజేశ్వరి(బరణికోట), 400 మీటర్ల పరుగు పందెంలో సీతంపేట ఏపీఆర్, బందపల్లి, హడ్డుబంగి పాఠశాలలు గెలిచాయి.

బాలికల జూనియర్ విభాగంలో..

జూనియర్ బాలికల విభాగంలో వాలీబాల్ విజేత సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల నిలిచింది. హడ్డుబంగి రన్నర్‌గా గెలుపొందింది. ఖోఖోలో పెద్దమడి విన్నర్‌గాను సీతంపేట ఏపీఆర్ గురుకులం రన్నర్‌గా నిలిచింది. క...
పాఠశాల, సీతంపేట ఏపీఆర్‌లు, షటి...
పేట బాలికలు, పూతికవలస, ఆర్చరీ...
స్థానం, పట్టులోగం ద్వితీయ, బందపల్లి ...
చింది. అథ్లెటిక్స్‌లో 100 మీటర్ రన్నిం...
లస), బి.అనసూయమ్మ(సీతంపేట), ...
400 మీటర్ల రన్నింగ్‌లో ఎ.శాంతి (పూతి...
(సామరెల్లి), కె.శిరీష(హడ్డుబంగి), ష...



...త్సవాలు

❖ సెప్టెంబర్ ఒకటి నుంచి 15 వరకూ స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు
❖ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి దత్తత తీసుకునే కార్యక్రమం
❖ స్వచ్ఛ విద్యాలయాలపై పోటీలు

...మండల స్థాయిలో ఆయా పాఠ ...టీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ, తహ ...కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యా ...అవగాహన సదస్సులు నిర్వహి



నిర్వహణ ఇలా...

స్తారు.

☛ 4న పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ చైర్మన్, ఎస్ఎంసీ సభ్యులు ఏఎన్ఎం, అంగన్‌వాడీలు, ఆయాలు, స్వయంశక్తి సభ్యులు అవగాహన ర్యాలీ చేస్తారు.

☛ 5న వన మహోత్సవం చేపడతారు. మొక్కలు నాటడం, మొక్కల వల్ల ఉపయోగాలు, నాటిన మొక్కలు దత్తత కార్యక్రమంపై విద్యార్థులకు వివరిస్తారు.

☛ 6న పాఠశాలలో పాతదస్త్రాలు, పాడైన ఫర్నీచర్, ఉపయోగపడని పరికరాలు, వృథా సామగ్రిని తొలగించడం, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడం చేస్తారు.

☛ 7న తరగతి గదుల అలంకరణ, పాఠశాల రికార్డులు, పిల్లలు పుస్తకాలకు అట్టలు వేసే కార్యక్రమం.

☛ 8న పాఠశాల స్థాయిలో విద్యార్థులకు స్వచ్ఛ విద్యాలయంపై క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం.

☛ 11న స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు(పాఠశాల స్థాయిలో గెలుపొందిన వారికి) పోటీల నిర్వహణ.

☛ 12న పాఠశాల ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడం, నీటి సదుపాయం లేని చోట దాతల సహాయంతో ఏర్పాటు, చేతులు శుభ్రపరిచే దినోత్సవం నిర్వహిస్తారు.

☛ 13న మండల స్థాయిలో (కాంప్లెక్స్ స్థాయిలో) గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం.

☛ 14న విద్యాలయంలో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాల ఫొటోల ప్రదర్శన, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం.

☛ 15న మండల స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తారు.

...ముగిసె

...గిరి ఒలింపిక్ పోటీలు ● ముగిసిన ఆశ్రమ పాఠశాలల క్రీడలు





పరుగు పందెంలో బాలురు

...డ్డీలో పెద్దమడి ఆశ్రమ ...బ్యాడ్మింటన్‌లో సీతం ...లో సీతంపేట మొదటి ...తృతీయ స్థానంలో నిలి ...గ్‌లో ఎ.శాంతి(పూతికవ ...ఎ.రిబ్బిక(ఓండ్రుజోల), ...కవలస), ఎస్.ప్రశాంతి ...ట్‌పుట్‌లో జె.మోహిని (బందపల్లి), ఎ.కావ్య(సీతంపేట), కె.శిరీషా(హుడ్డుబంగి), లాంగ్ జంప్‌లో కె.సుశీల(సామరెల్లి), ఎస్.లక్ష్మి(పట్టులోగాం), ఎ.శాంతి(పూతికవలస), రిలే 4 ఇంటు 100 మీటర్లలో సామరెల్లి, పూతికవలస, పెద్దమడి బాలికలు నిలిచారు.

బాలుర సీనియర్ విభాగంలో..

కబడ్డీలో మల్లి ఏపీఆర్ విన్నర్, రన్నర్‌గా చిన్నబగ్గ, ఖోఖోలో దోనుబాయి, సీతంపేట, వాలీబాల్‌లో దోనుబాయి, సీతంపేట ఏపీఆర్ఎస్, షటిల్‌లో దోనుబాయి, లబ్బ, ఆర్చరీలో మల్లి, సీతంపేటలకు లభించాయి. అథ్లెటిక్స్‌లో వంద మీటర్ల పరుగు పందెంలో జె.గణేష్(జయపురం), ఎన్.జోగారావు(కిల్లోయి), ఎస్.పాల్‌దినకర్ (పెద్దమడి), 800 మీటర్ల పరుగు పందెంలో ఎస్.గురపన్న (గంగంపేట), జె.ఈశ్వరరావు (జయపురం), జి.వినోద్(లాబర), లాంగ్‌జంప్‌లో జె.గణేష్(జయపురం), బి.అంజికుమార్(టెక్కలి), ఎస్.లింగరాజు(శంబాం), షాట్‌పుట్‌లో బి.మోజేశ్(లబ్బ), కె.బాలరాజు(గంగంపేట), ఎస్.రాజు(శంబాం), 4 ఇంటు 100లో మందస, జయపురం, మల్లి ఆశ్రమపాఠశాలలు నిలిచాయి.

బాలుర జూనియర్ విభాగంలో

వాలీబాల్ విన్నర్‌గా సీతంపేట ఆశ్రమ పాఠశాల, రన్నర్‌గా ఎస్.ఎస్.మణుగు, ఖోఖోలో మల్లి, కిల్లోయి ఆశ్రమ పాఠశాలలు, కబడ్డీలో చిన్నబగ్గ, దోనుబాయి ఆశ్రమ పాఠశాలలు, షటిల్ బ్యాడ్మింటన్‌లో సీతంపేట, జయపురం, ఆర్చరీలో మల్లి, పాలకొండ, సీతంపేట, 100 మీటర్ల పరుగుపందెంలో ఎస్.నీలయ్య (మల్లి ఏపీఆర్), ఎస్.సలీమ్(సీతంపేట ఏపీఆర్), కె.అభిషేక్(పెద్దమడి ఏపీఆర్), 800 మీటర్ల పరుగుపందెంలో ఎస్.నీలయ్య, (మల్లిఏపీఆర్), ఎస్.విశ్వనాథం (లొత్తూరు), ఎస్.ఇమ్మాన్యుయల్ (సీతంపేట),షాట్‌పుట్‌లో ఎస్.నీలయ్య (మల్లి ఏపీఆర్), కె.అభిషేక్(పెద్దమడి ఏపీఆర్), ఎం.రాజు (సీతంపేట ఏపీఆర్), లాంగ్‌జంప్‌లో ఎస్.సలీం(ఏపీఆర్ మల్లి), ఎ.కామేష్(పెద్దపొల్ల), రిలేలో కిల్లోయి, చిన్నబగ్గ, పీఎల్‌పురం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కోఆర్డినేటర్ ఎం.వాసుదేవాచారి, పీడీ, పీఈటీలు ఆర్‌సీ రెడ్డి, పి.రమణమూర్తి, జె.జె రెడ్డి, బి.వీ రమణ, వీ.ఏ భాస్కర్, అక్బర్, ఎం.వెంకటరావు, రాజారావు, ఆనంద్, మురళి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

యువ కళాకారులకు ఉపకార వేతనాలు

సీతంపేట:

దేశీయ సాంస్కృతిక కళారంగాల్లో ప్రావీణ్యం సంపాదించేందుకు ఆ రంగాల కోర్సుల్లో రాణిస్తున్న యువ కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అనే పథకం అందుబాటులో ఉంది. భారతదేశంలో భారతీయ సంప్రదాయ సంగీ తం, సంప్రదాయ నృత్యం, నాటకం, ముఖాభినయం, దృశ్యకళ, జానపద కళ, సంప్రదాయ దేశవాళీ కళ, లైట్ క్లాసికల్ సంగీ త రంగంలో యువ కళాకారులకు ఉన్నత శిక్షణ కోసం ఈ ఉపకార వేతనాలను కేంద్రం ఏటా అందిస్తోంది. 2017–18 సంవత్సరానికి గాను అర్హులైన కళాకారుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

అభ్యర్థి అర్హతలు..

● అభ్యర్థి భారత సంతతికి చెందిన వారై ఉండాలి. వయో పరిమితి 18 నుంచి 25 ఏళ్ల లోపు (2017 ఏప్రిల్ 1నాటికి)ఉండాలి.

● అభ్యర్థి తీసుకుంటున్న శిక్షణకు సంబంధించిన విద్యార్హత కలిగి ఉండాలి.

● ప్రాథమిక దశలో శిక్షణ తీసుకునే వారు ఈ ఉపకార వేతనాలకు అనర్హులు. అభ్యర్థి ఐదేళ్ల పాటు గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలో ఆయా కళలను అభ్యసించి ఉండాలి. ఆ కళలకు సంబంధించిన పరిజ్ఞానం ఉండాలి.

ఉపకార వేతనాలు ప్రధానం చేసే కళారంగాలు..

భారతీయ సంప్రదాయ సంగీతం: సంప్రదాయ హిందుస్థానీ సంగీతం(గాత్రం, వాయిద్యం), సంప్రదాయ కర్ణాటక సంగీతం (గాత్రం, వాయిద్యం మొదలైనవి).

● భరతనాట్యం, కథక్, కూచిపూడి, కథాకళి, మోహినీఅట్టం, ఒడిస్సీ నృత్యం, సంగీతం, మణిపురి నృత్యం, సంగీతం, తంగ్జా, గౌడియా నృత్యం, ఛౌనత్యం, సంగీత శాస్త్రీయ నృత్యం.

● నాటక కళలో ఏదైనా ప్రత్యేక విషయంలో నటన, దర్శకత్వం లాంటి వాటికి ఇస్తారు. కానీ నాటక రచన పరిశోధనలు మినహాయించారు. ● ముఖాభినయం, లేఖాచిత్రాలు, శిల్పకళ, చిత్రలేఖనం, సృజనాత్మక చాయ చిత్రకళ, మృణ్మయ కళ అండ్ పింగాణీ మెదలైనవి. తుమ్రి, దద్రా, తప్పా, కవాలి, గజల్,లైట్‌క్లాసికల్, సంగీత ఆధారిత కర్ణాటక శైలీ మొదలైనవి

నెలకు రూ.5 వేలు ప్రోత్సాహం

స్కీమ్ ఫర్ స్కాలర్ షిప్ టు యంగ్ ఆర్టిస్ట్ ఇన్ డిఫరెంట్ కల్చర్ ఫీల్డ్స్ పథకానికి ఎంపికై న విద్యార్థికి తను ఉండడానికి అయ్యే ఖర్చులకు, ప్రయాణికులకు, పుస్తకాలకు, కళా వస్తువులు లేదా ఇతర పరికరాలకు, ట్యూషన్/శిక్షణ కోసం నెలకు రూ. 5 వేలు చొప్పున ఉపకార వేతనం అందిస్తారు. ఉపకార వేతన వ్యవధి రెండేళ్లు. ఈ పథకంలో ఎంపికైన నాటి నుంచి రెండేళ్ల పాటు నగదు ప్రోత్సాహకం చెల్లిస్తారు. ప్రతి సారి శిక్షణ స్వభావాన్ని విద్యార్థి పూర్వ శిక్షణ, నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని నిర్ణయిస్తారు. సాధారణంగా అది ఒక గురువు/మాస్టర్ కింద లేదా గుర్తింపు పొందిన సంస్థలో శిక్షణ పొందుతూ ఉండాలి.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇలా...

అర్హులైన కళాకారులు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గడువు తేదీ అంటూ ఏదీ లేదు. వచ్చే ఏడాది మార్చి 31 వరకూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇండియా కల్చర్ గవ్ ఇన్‌లో లాగిన్ అవ్వాలి. కనిపించే స్క్రీన్ ఎడమభాగంలో లాగిన్ అవ్వాలి.

ఎంవోసీ స్కీమ్ అప్లికేషన్ వద్ద క్లిక్ చేయాలి. అప్పుడు కల్చర్‌టీమ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎస్ఎంఎస్) అనే విండో ఓపెన్ అవుతుంది. అక్కడ న్యూ యూజర్ కాలం క్లిక్ చేయాలి. వెంటనే వ్యక్తిగత రిజిస్ట్రేషన్ ఫారం ఓపెన్ అవుతుంది. అక్కడ పర్సనల్ డిటేల్స్, కాంట్రాక్ట్ డిటేల్స్, బ్యాంకు డిటేల్స్ నమోదు చేయాలి. పోటో, ధ్రువీకరణ పత్రాలు రిజిస్ట్రేషన్‌తో పాటు అప్‌డేట్ చేయాలి.

వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సినవి

విద్యార్హతకు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లు లేని పక్షంలో సెల్ఫ్ అటెస్టేషన్ కాపీ ఆఫ్ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్(డిగ్రీ, డిప్లమా మొదలైనవి), పుట్టిన తేదీ ధ్రువీకరణ కోసం ఎస్ఎస్‌సీ తత్సమాన ఉత్తీర్ణతా పత్రం, అభ్యర్థి ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, చిత్రలేఖనం వంటి కోర్సుల కోసం దరఖాస్తు చేసుకునే వారు విజువల్ ఆర్ట్‌లో బీఎఫ్ఏ/తసమాన కోర్సులు చేసి ఉండాలి. ఈ సర్టిఫికెట్‌తో పాటు సెఫ్ అటెస్టేషన్ కాపీలే జతచేయాలి. మరిన్ని వివరాలకు ఇండియా కల్చర్ వెబ్ సైట్ విజిట్ చేయాలి.



వెబ్‌సైట్

డైట్‌సెట్ ఫలితాల విడుదలలో జాప్యం

- రెణ్నెళ్లుగా విద్యార్థుల నిరీక్షణ
- డిగ్రీలో చేరకుండా ఎదురుచూస్తున్న వైనం
- విద్యా సంవత్సరం కోల్పోతామని ఆందోళన

వమరవల్లి(గార): జిల్లాలో డీఈడీ ప్రవేశ పరీక్ష నిర్వహించి రెణ్నెళ్లు పూర్తయినా ఫలితాల విడుదలలో జాప్యమవుతోంది. సరికదా ఈ ఫలితాలు ఎప్పుడు ప్రకటిస్తారో స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై మూణ్నెళ్లవుతోంది. అయినప్పటికీ డీఈడీ కోర్సులో ప్రవేశం పొందేందుకు డిగ్రీలో చేరకుండా ఫలితాల కోసం నిరీక్షిస్తున్నారు. జిల్లాలో వమరవల్లిలో ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం (డైట్)తో పాటు జిల్లాలో మరో 25 ప్రైవేటు డైట్ కళాశాలలున్నాయి. వీటిలో మొత్తం 1,950 సీట్లు ఉండగా డైట్ సెట్ ర్యాంకుల ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేయాల్సి ఉంటుంది.


వమరవల్లిలోని ప్రభుత్వ డైట్ కళాశాల

ఆందోళనలో విద్యార్థులు

ఈ ఏడాది జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు డైట్ సెట్ 2017 ప్రవేశ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. జిల్లాలో 10,580 మంది విద్యార్థులు రాశారు. ఆన్‌లైన్ పరీక్షా విధానం కావడంతో మూల్యాంకనం త్వరతగతిన చేయాల్సి ఉన్నప్పటికీ ఫలితాలు విడుదల చెయ్యలేదు. ఈ నెలలోగా బీఈడీ ప్రథమ సంవత్సరం కోర్సు కొంత మేర పూర్తవ్వాల్సి ఉంది. డీఈడీ ఆశలున్న విద్యార్థులు తమ ప్రతిభపై నమ్మకంతో డిగ్రీలో కూడా చేరకుండా ఉండిపోయారు. వీరి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇప్పటికే 20 శాతం మంది డిగ్రీలో చేరినట్టు తెలుస్తోంది. ఒక వేళ డైట్ సీటు రాని పక్షంలో డిగ్రీలో చేరకుండా ఏడాది పాటు ఖాళీగా ఉండాల్సి వస్తోందనన్న భయాందోళన పట్టుకుంది. ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ సీట్లు ఇప్పటికే నిండిపోయాయి. ఇదేక్రమంలో ప్రైవేటు కళాశాలలో చేరదామంటే ఫీజు చెల్లించిన తర్వాత డీఈడీ సీటు వస్తే ఫీజు వాపసు ఇవ్వరన్న ఆందోళనతో వెనకడుగు వేస్తున్నారు. ఫలితాలు విడుదలైన తర్వాత కూడా కౌన్సెలింగ్‌తో మరో 20 రోజుల సమయం పట్టే అవకాశముందని డైట్ లెక్చరర్లు చెబుతున్నారు. ఈ సమస్య వేలాది మంది విద్యార్థులతో ముడిపడి ఉండటం వల్ల ప్రభుత్వం సత్వరమే స్పందించి ఫలితాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

ఆలస్యాన్ని అధిగమిస్తాం...



ఈ ఏడాది డైట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల కాలేదు. దీంతో కొంత ఆలస్యమయ్యే పరిస్థితి ఉంది. ఏటా డీఈడీలో 220 రోజులపాటు తరగతులు నిర్వహించాలి. వీటిని అధిగమించేందుకు రాష్ట్రంలో ప్రత్యేక క్యాలెండర్‌ను తయారుచేస్తాం. విద్యార్థులకు ఎటువంటి నష్టమూ రానివ్వం.

-ఎన్టీ నాయుడు, డైట్ ప్రిన్సిపాల్, వమరవల్లి

మూల్యాంకన రుసుం చెల్లింపులో తీవ్ర జాప్యం

- మూణ్నెళ్లుగా అధ్యాపకుల ఎదురుచూపు
- అధికారులు దృష్టికి తీసుకెళ్లినా నిరాశే..

ఎచ్చెర్ల క్యాంపస్: డిగ్రీ రెండు, నాలుగు సెమిస్టర్‌ల మూల్యాంకనం పూర్తయి మూణ్నెళ్లు గడుస్తున్నా రుసుం చెల్లింపులు చేయలేదు. దీంతో మూల్యాంకనం చేసిన అధ్యాపకులు ఆందోళన చెందు తున్నారు. అనేకమార్లు వర్సిటీ అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లినా పరిష్కారం మాత్రం లభించలేదని వాపోతున్నారు. డాక్టరు బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పరిధిలోని ఏఫిలియేషన్ డిగ్రీ కళాశాలల రెండు, మూడు సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్‌లో నిర్వహించారు. జిల్లా నుంచి 14,000 మంది వరకు పరీక్షలు రాశారు. డాక్టరు బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ నూతన అకడమిక్ బ్లాక్‌లో జూన్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం నిర్వహించారు. ప్రశ్న పత్రానికి రూ. 12, లోకల్ వారికి డీఏ కింద రూ.100, నాన్ లోకల్ వారికి రూ.350 టీఏ, డీఏ అసిస్టెంట్ ఎగ్జామినర్లకు చెల్లించాలి. కొందరు అసిస్టెంట్ ఎగ్జామినర్లు 400 వరకు జవాబు పత్రాలు మూల్యాంకనం చేపట్టారు. వీటికి సంబంధించి రుసుం వెంటనే చెల్లించాలి. లేదంటే కనీసం 10 రోజుల్లో చెల్లింపులు పూర్తి చేయాలని, పరీక్ష ఫీజులు విద్యార్థుల నుంచే వసూలు చేస్తారు.



పరీక్షల నిర్వహణ కార్యాలయం

పరీక్ష నిర్వహణ సిబ్బంది నిర్లక్ష్యంతోనే..

అసిస్టెంట్ ఎగ్జామినర్లు రోజూ 40 ప్రశ్న పత్రాలు మూల్యాంకనం చేస్తారు. వీరి పారదర్శకతను చీఫ్ ఎగ్జామినర్లు పరిశీలిస్తారు. అనంతరం బిల్లులు తయారు చేయాలి. ఎన్ని జవాబు పత్రాలు దిద్దారన్న అంశంపై స్పష్టంగా పేర్కొవాలి. టీఏ, డీఏలతో కలిపి పక్కాగా బిల్లులు వెంటనే చెల్లించాలి. లేదంటే ఆడిట్ అభ్యంతరాలు ఉంటాయి. చీఫ్ ఎగ్జామినర్లు వంటి వారు బిల్లులు సిద్ధం చేస్తే త్వరితగతిన పూర్తవుతుంది. ఇక్కడ పరీక్ష నిర్వహణ సిబ్బందికి అన్ని బిల్లులు తయారీ సమస్యగా మారుతుండగా, మరోవైపు పరీక్ష నిర్వహణకు ప్రత్యేక సిబ్బంది లేరు. దాంతో తీవ్ర జాప్యమవుతోంది. 150 మంది వరకు ప్రభుత్వ, ప్రైవేట్ అధ్యాపకులు మూల్యాంకనంలో పాల్గొన్నారు. వీరిలో సొంత ఖర్చులతో వచ్చినవారు సైతం ఉన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి వంటి దూర ప్రాంత నుంచి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో బిల్లుల చెల్లింపు జాప్యంతో భవిష్యత్తులో మూల్యాంకనంపై ప్రభావం చూపే అవకాశముంటుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిష్కరించాలని అధ్యాపకులు కోరుతున్నారు.

సమస్య పరిష్కరిస్తాం

రిజస్ట్రార్ కార్యాలయానికి బిల్లులు వచ్చిన వెంటనే మంజూరు చేస్తున్నాం. పరీక్షల నిర్వహణ కార్యాలయం నుంచి బిల్లులు రావటం జాప్యమైంది. బిల్లులు పూర్తి స్థాయిలో పరిశీలించి అభ్యంతరాలు ఉంటే సరిదిద్ది చెల్లిస్తాం. ప్రస్తుతం ఈ సమస్యపై దృష్టిపెడతాం.

- ప్రొఫెసర్ గుంట తులసీరావు, రిజస్ట్రార్, డాక్టర్ బీఆర్ఏయూ

మత్తు రవాణా గుట్టు రట్టు

- పట్టుబడిన ఖైనీ వాహనం
- రూ.1.50 లక్షల గల 18 బస్తాల ఖైనీ స్వాధీనం


ఖైనీ తరలిస్తున్న వాహనం వద్ద డ్రైవరుతో పోలీసులు

కాశీబుగ్గ: రెండు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న పలాస పట్టణం మత్తు పదార్థాల రవాణాకు కేంద్రంగా మారుతోంది. మొన్న రైల్వే స్టేషన్‌లో, నిన్న టోల్‌గేటు వద్ద రూ.కోటిల గంజాయి, నేడు రూ.1.50 లక్షల విలువ చేసే ఖైనీ దొరకడంతో జిల్లాలో సంచలనాత్మకంగా మారింది. ఒడిశా రాష్ట్రం బరంపురం నుంచి రాష్ట్రంలోని తాడేపల్లిగూడేనికి 18 బస్తాల ఖైనీని తరలించడానికి ఒప్పందం కుదుర్చుకుని బుధవారం ఉదయం బయలుదేరారు. చైన్ సిస్టమ్ ద్వారా ఈ ఖైనీని ఆటోలో పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో మొగిలిపాడు గ్రామానికి తరలించారు. ఇక్కడ బస్తాలను (ఏపీ37టీఎఫ్ 0058) ఐషర్ వ్యాన్‌లో విజయవాడకు చెందిన అత్తిలి దుర్గాప్రసాద్ అనే డ్రైవర్ ఎక్కించి పరదాలు కప్పుతూ ప్రయాణానికి సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కాశీబుగ్గ సర్కిల్ సీఐ కే అశోక్‌కుమార్ అక్కడకు సిబ్బందితో చేరుకుని ఖైనీల వ్యాన్‌ను పట్టుకున్నారు. ఖైనీ బస్తాలతోపాటు ఐషర్ వ్యాన్, డ్రైవర్ అత్తిలి దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టుకున్న ఖైనీ బస్తాలను ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు మళ్లిస్తామని తెలిపారు. ఆయనతోపాటు ఎస్ఐ కేవీ సురేష్ ఉన్నారు.

సిలబస్‌లో సమూల మార్పులకు శ్రీకారం

- ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టరు బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న కోర్సుల్లో సిలబస్‌లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరావు తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా సిలబస్‌లో మార్పులు తప్పనిసరని తెలిపారు. ప్రస్తుతం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో జీఎస్టీ అమల్లోకి వచ్చాక, సిలబస్ మార్పులు అవసరంగా పేర్కొన్నారు. అన్ని సబ్జెక్టులకు బోర్డాఫ్ స్టడీస్‌లు నిర్వహించి సిలబస్‌లో మార్పులు 2018–19 విద్యా సంవత్సరానికి అమలు చేస్తామన్నారు. వర్సిటీలో ఉన్న 21 కోర్సులకు సంబంధించి కామన్ బోర్డాఫ్ స్టడీస్ సమావేశం ఈ నెల 31న అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మొత్తం వర్సిటీకి సంబంధించి 60 మంది నిష్ణాణుతులతో ఎకానమిక్ సెనేట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో సభ్యులుగా ప్రొఫెసర్లు, నిపుణులు, సోషల్ వర్కర్లు, పారిశ్రామిక వేత్తలు ఇలా అన్ని రంగాలకు చెందినవారు ఉంటారన్నారు. స్టాండింగ్ కమిటీ ఆమోదం తరువాత సిలబస్ వర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ చివరి వారంలో స్నాతకోత్సవం నిర్వహిస్తామన్నారు. పక్కాగా విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తామని తెలిపారు. ఉదయం 9.15 తరువాత వచ్చేవారు, మధ్యాహ్నం 3. 55 లోపు వెళ్లిపోయిన వారిని హాఫ్‌డే లీవ్‌గా పరిగణిస్తున్నట్లు వివరించారు. డైరెక్టర్ రాఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సైతం ఉదయం 6 నుంచి 8, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం ఆరు వరకు అందుబాటులో ఉండాలని సూచించారు. వర్సిటీ ఆవరణతోపాటు తరగతి గదుల్లో పక్కాగా పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలని, చెత్త కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. లైబ్రరీ నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. ఇక్కడ వాతావరణం ఆకర్షణీయంగా కనిపించాలన్నారు. ఆయన వెంట రిజస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు ఉన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ నాగేశ్వరరావు

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ఉచిత శిక్షణ

- సెట్‌శ్రీ సీవో బీవీ ప్రసాదరావు

ఇచ్ఛాపురం రూరల్: ఆర్మీ హెడ్ క్వార్టర్స్ రిక్రూట్‌మెంట్ జోన్ చెన్నై ఆధ్వర్యంలో విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో అక్టోబర్ 6 నుంచి 17వతేదీ వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు బీవీ ప్రసాదరావు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఉచిత ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారి, సెట్‌శ్రీ ద్వారా డివిజన్ స్థాయిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 30న పాలకొండ డివిజన్‌లోని 13 మండలాల అభ్యర్థులకు, కోడిరామమ్మూర్తి స్టేడియంలో ఈ నెల 31న శ్రీకాకుళం డివిజన్‌లోని 13 మండలాలకు, టెక్కలి డివిజన్‌లోని 12 మండలాలకు కాశీబుగ్గ పోలీసు గ్రౌండ్స్‌లో సెప్టెంబర్ 1న ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు 30 రోజుల ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 240801, 98499 09078, 98499 13078 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు

గిరిజన ఆవాసాల్లో తాగునీటి వసతి

- వీడియో కాన్ఫరెన్సులో ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో గిరిజన, దళిత కాలనీల్లో తాగునీటి సదుపాయం కల్పించేందుకుగాను ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇసుక అక్రమ తరలింపు, అధిక ధరలకు విక్రయాలు వంటి వాటిపై ఫిర్యాదులు చేయాలని, అందుకుగాన టోల్ ఫ్రీ నంబరు 1100కు ఫోన్ చేయవచ్చని సూచించారు. గిరిజన ప్రజలు మలేరియా, ఇతర వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నాల్గో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, ఇందులో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రజా సాధికార సర్వే పక్కా సమాచారంతో ఈ నెల 30వ తేదీ కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు సంబంధించి మంజూరైన అన్ని ఇళ్లనూ గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 10వ తేదీ కల్లా అన్ని విభాగాల సామాజిక తనిఖీలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు 401 పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేసీ కేవీఎన్ చక్రధరబాబు, నగరపాలక కమిషనర్ పీఏ శోభ, జెడ్పీ సీఈఓ నగేష్, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ కిషోర్‌కుమార్, డ్వామా పీడీ హెచ్ కూర్మారావు, డీఎంహెచ్ఓ ఎస్ తిరుపతిరావు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం..
సాగునీటికి ఆటంకం

- రైతులకు శాపంగా మారిన వరద కాలువలు
- చెంతనే నీరున్నా పొలాలకు అందని వైనం
- బాలేరులో వందలాది ఎకరాలకు సాగునీరు కరువు



వృథాగా పోతున్న పెద్దగెడ్డ వరదనీరు



నిరుపయోగంగా మారిన గెడ్డ బట్టీ

భామిని:

వంశధార ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపడుతున్న వరద కాలువ పనులు రైతుల పాలిట శాపంలా మారాయి. తివ్వాకొండల నుంచి భారీగా నీరు వస్తున్నా సరైన మార్గాలు ఏర్పాటు చేయకపోవడంతో భూములకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని అన్నదాతలు మండిపడుతున్నారు. వరద కాలువ గట్ల నిర్మాణం అడ్డదిడ్డంగా ఉండటంతో సుమారు 14 గొలుసు చెరువులకు సాగునీరు చేరని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇదీ బాలేరు రైతుల గోడు..

భామిని మండలం బాలేరులో ఆయకట్టు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సమీపంలోనే వరద నీరు పారుతున్నా పొలాలకు నీరు చేరడం లేదు. లక్ష్మీపూర్‌కు సమీపంలో పెద్దగెడ్డ సిస్టం దారి మళ్లడంతో క్యాచ్‌మెంట్ నీరు నిలిచిపోయింది. వరద గట్టు అడ్డంగా ఉండటంతో సొలికిరి గ్రామంవైపు తరలిపోయి అక్కడి పంట భూములను ముంపునకు గురిచేస్తున్నాయి.వరద కాలువ దిగువకు పెద్ద గెడ్డ సిస్టం నీరు రాకపోవడంతో బాలేరు రైతుల భూములకు సాగునీరు అందడం లేదు.

లక్షలు వ్యయం.. ఫలితం శూన్యం..

మండలంలో సమారు 450 ఎకరాల పంట భూములకు సాగునీరు అందించే పెద్దగెడ్డ సిస్టం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో లక్షలాది రూపాయలు వెచ్చించి పలు పనులు చేపట్టినా ఆయకట్టుకు నీరు అందడం లేదు. గెడ్డ దిగువన ఉన్న ఊర చెరువు, చెంబుడు కర్ర, పిట్టల చెరువు, దండాసి చెరువు, తామర కర్ర, అప్పయ్య కర్ర, మొర్రివాని చెరువులతో పాటు మరో ఎనిమిది చిన్న చెరువులు కూడా నీరు లేక బోసిపోతున్నాయి. పెద్దగెడ్డ సిస్టంలో వరద కాలువ దాటేందుకు అనువుగా నిర్మాణం ఏర్పాటు చేయలేదు. సాంకేతికంగా సూపర్ పాసేజ్(ఎస్‌పీ)గా పిలిచే ద్రోణి కాని, కాలువ కింద నుంచి వరదనీరు పారేందుకు అండర్ టన్నెల్(యూటీ) సొరంగ కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించలేదు. వరద కాలువ లోతు పెంచడంతో పెద్దగెడ్డ సిస్టంలోకి నీరు కూడా పారడం లేదు.

రైతుల ఆందోళన చేసినా...

వరద కాలువ తవ్వే పనుల ఆరంభంలోనే ఆయకట్టు రైతులు అడ్డుకున్నారు. పెద్దగెడ్డ సిస్టం దారులను మూత వేయడాన్ని అడ్డుకొన్నారు. పిల్లకాలువల ద్వారా సాగునీరు తరలింపునకు వీలుగా తూము నిర్మిస్తామని అప్పట్లో అధికారులు హామీ ఇచ్చారు. తర్వాత పట్టించుకోవడం మానేశారు.

నిధులు వృథా..



పెద్దగెడ్డ సిస్టం పరిధిలోని ఊర చెరువు అభివృద్ధికి నిధులు ఖర్చు చేసినా ఫలితం లేకపోయింది. ఆయకట్టు భూములకు సాగునీరు అందడం లేదు. కనీసం పెద్దగెడ్డ నీరు తరలింపునకు కాలువ లోతు కూడా పెంచలేదు.

– యర్నాగుల ప్రసాదరావు,
మాజీ నీటి సంఘ అధ్యక్షుడు, బాలేరు

ఒకరికి కరువు.. మరొకరికి ముంపు..



అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆయకట్టు భూములకు సాగునీరు అందడం లేదు. తివ్వా కొండ నుంచి వచ్చే వరదనీరు, క్యాచ్‌మెంట్ నీరు వృథాగా పోతోంది. బాలేరు భూములు సాగుకు దూరంగా ఉంటే సొలికిరి పంట భూములు ముంపునకు గురవుతున్నాయి.

– మేడిబోయిన చలపతిరావు, వైఎస్సార్ సీపీ
రైతు సంఘ నాయకుడు, బాలేరు

వేతనబకాయిలు చెల్లించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన దూసి కాన్‌కాస్ట్ కార్మికులు



కలెక్టర్‌కు సమస్య వివరిస్తున్న కాన్‌కాస్ట్ కార్మికులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: దూసిలోని కాన్‌కాస్టు పరిశ్రమ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కె.ధనుంజయ రెడ్డిని ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ జీతాలతో పాటు కార్మికుల ఈఎస్ఐ, ఈపీఎఫ్ వంటి సంక్షేమ పథకాల బకాయిలు కూడా చెల్లించడం లేదని చెప్పారు. యాజమాన్యంపై చర్యలు తీసుకొని కార్మికులకు వెంటనే జీతాలు, ఇతర బకాయిలు చెల్లించే ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక నేతలు టి.రాము, పి.రామచంద్రరాజు, బొడ్డేపల్లి మోహనరావు, మొదలవలస లక్ష్మణరావు, బమ్మిడి రమణారావు, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ నర్సింగరావు, టి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

ధైర్య సాహసాలకు ప్రతీక టంగుటూరి



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ చక్రధరబాబు

శ్రీకాకుళం పాతబస్టాండ్: టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్య సాహసాలు నేటి తరానికి మార్గదర్శకాలని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ టంగుటూరిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమం జరుగుతున్న సమయంలో ఆంధ్రాలో ప్రత్యేకంగా ఉద్యమాలు చేసి బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ కిషోర్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

27న గుంటూరులో బీసీ మహాసభ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బీసీ కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27న గుంటూరులో జరగనున్న మహాసభకు అధిక సంఖ్యలో బీసీలు తరలిరావాలని బీసీ సంక్షేమ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో సమీపంలోని ఓ ప్రైవేటు భవనంలో బుధవారం సంఘ జిల్లా అధ్యక్షుడు పిట్ట చంద్రపతిరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల తరహాలో ఆంధ్రాలోనూ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి 9వ షెడ్యూల్డ్‌లో చేర్చి పార్లమెంట్ ఆమోదం పొంది వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. బీసీ జనాభా ప్రాతిపదికన ఈ ఏడాది రూ.50వేల కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఇతరులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అనవసరంగా వేధిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.పి.దేవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాడాన దేవభూషణరావు, గౌరవ అధ్యక్షుడు డి.వి.ఎస్.ప్రకాశరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంధవరపు సూరిబాబు, న్యాయ సలహాదారుడు వాన కృష్ణచంధ్, యువజన నాయకులు ఆర్.భానుచంధ్, తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో తంపటాపల్లి విద్యార్థుల ప్రతిభ

పాలకొండ రూరల్: పాలకొండ మండలం తంపటాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో సత్తాచాటారు. ఇటీవల చిత్తూరులో జరిగిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో 14 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ చౌదరి లీలావతి తెలిపారు. ఈ నేపథ్యంలో వీరితో పాటు బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన 8 మంది ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చందక జగదీష్‌కుమార్, ఎంపీటీసీ బావాజీ నాయుడు, ఎస్ఎంసీ అధ్యక్షుడు కొంచాడ అప్పారావు, వి. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల మృతికి సర్కారుదే బాధ్యత

- ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ ప్రతినిధులు



గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: ఇటీవల గోరక్‌పూర్‌లోని బాబా రాఘవదాస్ మెడికల్ కళాశాలలో ఆక్సిజన్ సరఫరా లోపం వల్ల చనిపోయిన చిన్నారుల మృతికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ, ఏపీఎంఎస్ఆర్‌యూ సంఘాలు డిమాండ్ చేశాయి. మృతి చెందిన చిన్నారుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ, ఏపీఎంఎస్ఆర్‌యూల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు వై.శ్రీనివాస్, జి.సతీష్‌కుమార్, ఎన్.మహేశ్వరరావులు మాట్లాడుతూ ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శనలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఏఐఐఈఏ నాయకులు ఆచారి, బీఎస్ఎన్ఎల్ నాయకుడు గోవర్ధనరావు, ఎం.శ్రీనివాసరావు, ఏపీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు లక్ష్మణరావు, ఏపీటీఎఫ్ భానుమూర్తి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి, రాజు, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కిలిమంజారో పర్వతారోహకులకు సన్మానం



చిన్నమ్మను సన్మానిస్తున్న కలెక్టర్ తదితరులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: సాధించాలనే దృఢమైన లక్ష్యం, జ్వలించే కోరిక ఉంటే యువత సాధించలేనిది ఏదీలేదని, ఆత్మవిశ్వాసం ఉంటే ఎంతటి అత్యున్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని మామిడి రమణ, గేదెల చిన్నమ్మలు రుజువు చేశారని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. కిలిమంజారో శిఖరం అధిరోహించిన వీరిద్దరినీ బుధవారం గీతా శ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆవరణలో సిక్కోలు యువరత్న అవార్డులతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోర సాధన ఉంటే తప్ప కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించడం సాధ్యం కాదన్నారు. అలాంటి శిఖరాన్ని అధిరోహించి జిల్లా ప్రతిష్టను నలుదిశలా చాటిచెప్పారని కొనియాడారు. వీరి సాహసాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రమణ, చిన్నమ్మలకు రూ.20 వేలు వంతున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. కార్యక్రమంలో గీతా శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు, టీడీపీ నాయకులు మాదారపు వెంకటేశ్, సర్పంచ్ వి.వెంకటరావు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి ఫెడరిక్, భగవాన్, శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న సెక్రటరీ శ్రీనివాసరావు

గార: మండలంలోని అంపోలు వద్ద సిస్టమ్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాలను బుధవారం స్థానికులకు పంపిణీ చేశారు. విభాగాధిపతి వి.వి.శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ ప్రతిమలను తయారుచేశారు. వీరిని కళాశాల సెక్రటరీ బొరోతు శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలభాస్కరరావు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

హావల్దార్ కుటుంబసభ్యులకు పరామర్శ



ప్రభాకరరావు చిత్రపటాన్ని చూస్తున్న ధర్మాన ప్రసాదరావు

గార: సతివాడ పంచాయతీ యాళ్లపేట గ్రామానికి చెందిన ఆర్మీ హవల్దార్ చక్క ప్రభాకరరావు ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద కారణాలను తెలుసుకున్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు గొండు రఘురాం, పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ విభాగం ప్రధాన కార్యదర్శి ముంజేటి కృష్ణమూర్తి, ఎంపీటీసీ యాళ్ల నారాయణమూర్తి, చల్ల వెంకటరమణ, యాళ్ల మల్లేశ్వరరావు ఉన్నారు.

జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

పాతశ్రీకాకుళం: జీఎస్టీపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కళాశాలలో కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూ సమన్వయకర్త అంపలం శ్రీనువాసరావు, బాలసుందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన క్రియతో సంపూర్ణ ఆరోగ్యం



ఆనందోత్సవంపై అవగాహన కల్పిస్తున్న మూర్తి

శ్రీకాకుళం సిటీ: ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండేందుకు సుదర్శన క్రియ యోగా దోహదపడుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ కన్వీనర్ కేఎస్ఎన్ మూర్తి అన్నారు. బుధవారం ఆనందోత్సవ్‌పై అపోలో ఫార్మసీతో పాటు పలు ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫార్మసీ ప్రతినిధులు కె.అన్నాజీరావు, కె.నాగరాజు, కేవీటీ రాజు, కె.జోగారావు తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు

జోరుగా ఏర్పాట్లు

- చలువ పందిళ్లు... మట్టి వినాయకులు
- గ్రామాల్లో పోటాపోటీగా మండపాల ఏర్పాటు
- నిబంధనలు పాటించాలంటున్న పోలీసులు

గార:

ఈ ఏడాది తొలి పూజలు అందుకునేందుకు వినాయకుడు సిద్ధమవుతున్నాడు. మరో రెండు రోజుల్లో జరగనున్న విఘ్నేశ్వరుని పూజలకు వాడవాడలా ఏర్పాట్లు ఊపందుకున్నాయి. గ్రామాల్లో ఒకటే కంటే ఎక్కువగానే మండపాలు వివిధ రకాలైన సెట్టింగులతో ముస్తాబవుతున్నాయి.

మండలంలో 134 గ్రామాల్లో వందలాది మండపాల్లో వినాయక నవరాత్రులు నిర్వహించేందుకు యువత కమిటీలుగా ఏర్పడి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సుకత ప్రదర్శిస్తున్నారు.



బుద్ధా పాఠశాలలో తయారైన మట్టి వినాయకుడు

ముమ్మురంగా ఏర్పాట్లు..

24 పంచాయతీల్లో వినాయక నవరాత్రులు పురస్కరించుకొని అధిక సంఖ్యలో మట్టి విగ్రహాలు ఏర్పాట్లు చేయాలని యువత ఆలోచించడం శుభపరిణామం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు అందుబాటులో ఉన్నా.. మట్టి విగ్రహాలను తెచ్చి పూజలు చేసి మళ్లీ సమీప చెరువుల్లోనే నిమజ్జనం చేస్తామన్న ఆలోచన కలిగి ఉండాలని పలువురు పెద్దలు సూచిస్తున్నారు. బందరువానిపేటలో ఏటా ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుంటారు. ఈ ఏడాది 10కిపైగా మండపాలు తయారవుతున్నాయి. శ్రీకూర్మం పంచాయతీలో 50 మండపాలు సిద్ధమవుతున్నాయి.



వినాయక విగ్రహాలను విక్రయిస్తున్న వ్యాపారి

మైక్‌సెట్‌లకు డిమాండ్...

ఉత్సవాలకు ఉత్సాహానిచ్చే మైక్‌సెట్‌లు, డీజేలు, వివిధ రకాలైన లైటింగ్స్‌కు డిమాండ్ పెరిగింది. ఇప్పటికే బుకింగ్స్ పూర్తయ్యాయమని మైక్‌సెట్ యజమానులు అంటున్నారని మండప నిర్వాహకులు చెబుతున్నారు.

నిబంధనలు పాటించాల్సిందే



వినాయక ఉత్సవ కమీటీ ప్రతినిధులు నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే.. ముందుగా పోలీసు శాఖ, విద్యుత్ శాఖ అధికారుల నుంచి అనుమతి పొందాలి. మైక్‌సెట్‌లు పరిమితమైన సౌండ్ ఉంచాలి. రాత్రి 10 తర్వాత మైక్‌సెట్‌లు నిలిపేయాలి.

–బలివాడ గణేష్,
ఎస్‌ఐ, గార.

అజోల్లాతో వరిలో సస్యరక్షణ

గార: వరి సాగు చేసే భూముల్లో అజోల్లా పెంపకంతో సస్యరక్షణ జరగడమే కాక భూమి సారవంతమవుతుందని వ్యవసాయాధికారి పైలా నవీన్ అన్నారు. బుధవారం శ్రీకూర్మం పంచాయతీ సుంకరిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి పంటలో అజోల్లా పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజోల్లాతో సూక్ష్మజీవులు వృద్ధి చెంది భూమి సారవంతమవుతుందన్నారు. నత్రజని స్థిరీకరణ జరుగుతుందని చెప్పారు. యూరియా వాడకం పూర్తిగా తగ్గించాలన్నారు. అజోల్లాను పొలం నుంచి తీసి పశువులకు దాణాగా ఉపయోగించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు జె.ఎరుకునాయుడు, రైతులు పాల్గొన్నారు.



అజోల్లా పెంపకంపై అవగాహన కల్పిస్తున్న ఏఓ నవీన్

‘సుప్రీం’ నిర్ణయంపై హర్షం



ముస్లిం మహిళలకు మిఠాయిలు తినిపిస్తున్న శవ్వాన

శ్రీకాకుళం న్యూకాలనీ: ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలనాత్మక తీర్పును హర్షిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యురాలు శవ్వాన ఉమామహేశ్వరి చెప్పారు. మంగళవారం ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో బుధవారం స్థానిక ముస్లిం మహిళలతో ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో సైరాభాను, భేగం, కమర్‌జాన్, అమీర్జాన్, పార్టీ ప్రతినిధులు శ్రీదేవి, జ్యోతీరాణి, రెడ్డి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు

గార: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రకాశం చిత్రపటానికి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు గుండ భాస్కరరావు, ఎంపీడీఓ పక్కి కాంతారావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి తహశీల్దార్ ఆర్నేపల్లి సింహాచలం పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర గ్రంథాలయంలో..

శ్రీకాకుళం సిటీ: జిల్లా కేంద్ర గంథాలయంలో టంగుటూరి ప్రకాశం 146వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రకాశం చిత్రపటానికి కేంద్ర గ్రంథాలయం డిప్యూటీ లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పి.మురళీకృష్ణ, పి.ఈశ్వరరావు, వై.అమర్‌నాథ్, వి.యోగానంద్, పి.రాము, పి.సాయి, పి.భానుమతి తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం సిటీ: ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న లైబ్రెరీ అధికారులు

అలరించిన అన్నమయ్య కీర్తనలు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని పెద్దమందిరంలో బుధవారం అన్నమయ్య కీర్తనాలాపన కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయిబాబ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సుజాత బృందం అన్నమయ్య కీర్తనలు హృద్యంగా ఆలపించారు. కార్యక్రమంలో స్పిరిట్యువల్ కో–ఆర్డినేటర్ కుప్పిలి భాస్కరరావు, సాయిభక్తులు పాల్గొన్నారు.

సాక్షి సినిమా

సూర్యమహల్– **అర్జున్ రెడ్డి**
చంద్రమహల్ –**జయజానకినాయక**
మారుతి – **నక్షత్రం**
కిన్నెర – **నేనే రాజు నేనే మంత్రి**
కీర్తన – **ఆనబెల్**
ఎస్‌వీసీ – **ఫిదా**
సరస్వతి – **వివేకం**
రామకృష్ణ – **ఆనందోబ్రహ్మ**
కీర్తిక – **నిన్ను కోరి**

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరి 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) α : β : γ = 1 : 3 : 2
2) α : β : γ = 3 : 2 : 1
3) α : β : γ = 2 : 3 : 1
4) α : β : γ = 1 : 2 : 3

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకావు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంతో ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer 4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V>W\geq X > Z$. Hence, $V > Z$

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగు తుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశ లకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తు వు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయా ణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు: 9010203717.

మార్కెట్లోకి సరికొత్త బజాజ్ సీటీ-100 స్మార్ట్ బైక్


బజాజ్ సీటీ 100 బైక్ విడుదల చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ బజాజ్ ఆటో ఇపుడు సరికొత్త హంగులతో సీటీ-100 ఎల్లోయ్ ఎలక్ట్రిక్ స్మార్ట్ బైక్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిందని సాయి గాయిత్రి బజాజ్ జనరల్ మేనేజర్ రామ్మోహన రావు అన్నారు. శ్రీకాకుళంలోని పెద్దపాడు రోడ్డులోని సాయిగాయిత్రి బజాజ్ షోరూంలో బుధవారం బజాజ్ ఎలక్ట్రిక్ స్మార్ట్‌బైక్‌ను శ్రీకాకుళం ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్.పెంటారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజాజ్ సీటీ 100 బైక్ అందరికీ సుపరిచితమేనన్నారు. నాణ్యతతో పాటు గొప్ప మైలేజీ కూడా ఇస్తుందన్నారు. సాయి గాయిత్రి ఎండీ వెలమల జగదీశ్వరరావు మాట్లాడుతూ కచ్చితమైన మైలేజీ, నాణ్యత బజాజ్ సీటీ 100 ప్రత్యేకత అని కొనియాడారు. కార్యక్రమంలో బజాజ్ సాయిగాయిత్రి సేల్స్ మేనేజర్ రవికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎస్.ఆర్.షాపింగ్ మాల్‌లో వినాయక చవితి వేడుకలు


పంచముఖి రుద్రాక్షలతో తయారైన గణనాథుని విగ్రహం

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని జీటీ రోడ్డులో ప్రముఖ వస్త్రాలయం ఎస్.ఆర్.షాపింగ్ మాల్‌లో ఈ నెల 25 నుంచి 27 వరకు వినాయక చవితి వేడుకలు నిర్వహించనున్నట్లు సంస్థ ఎండీ ఎస్.ఆర్.గోపీనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సుమారు 40 వేల పంచముఖి రుద్రాక్షలు, అరటి చెట్లతో గణనాథుని విగ్రహం తయారు చేయించినట్లు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. సోమవారం సాయంత్రం నిమజ్జనోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

స్వచ్ఛ తీరం..!

- కళింగపట్నం బీచ్‌లో మెగా పరిశుభ్రత
- పాల్గొన్న వెయ్యి మంది విద్యార్థులు


బీచ్‌ను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

గార: మండలంలోని పోర్టు కళింగపట్నం బీచ్‌లో బుధవారం మెగా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. బీచ్ సుందరీకరణ చేయాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక పాఠశాలలతో పాటు డైట్ ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొని తీరాన్ని పరిశుభ్రం చేశారు. రెవెన్యూ శాఖ, పంచాయతీ దత్తతదారుడు కెప్టెన్ మైలపల్లి జనార్దన్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది విద్యార్థులతో పాటు డ్వాక్రా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ బలివాడ దయానిధి మాట్లాడుతూ విద్యార్థులు పాల్గొని బీచ్‌ను పరిశుభ్రం చేయడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, తహసీల్దార్ ఆర్వేపల్లి సింహాచలం, సర్పంచ్ మైలపల్లి లక్ష్మీజనార్దన్, మెరైన్ సీఐ అంబేడ్కర్, ఎంపీడీఓ పక్కి కాంతారావు, వైస్ ఎంపీపీ ఎల్లాయమ్మ, ఎస్ఐ గణేష్, డైట్ ప్రిన్సిపాల్ ఎన్‌టీనాయుడు, బి.ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె విజయవంతం

- ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సంఘ నేతల డిమాండ్


శ్రీకాకుళం తపాలా శాఖ ప్రధాన కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్:

తపాలా శాఖలో ఖాళీగా ఉన్న 60 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఎన్ఎఫ్‌పీఈ సంఘం జిల్లా కార్యదర్శి జి.వీరభద్రరావు డిమాండ్ చేశారు. రెండేళ్లుగా తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ కేంద్ర యూనియన్ నాయకత్వ పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్త ఒకరోజు సమ్మె చేపట్టారు. దీనిలో భాగంగా శ్రీకాకుళంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సమ్మె శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో రెండు సంవత్సరాలుగా అనేక సమస్యలను కేంద్ర యూనియన్ నాయకులు తపాలా డైరెక్టరేట్ దృష్టికి తీసుకువచ్చినా స్పందన లేదన్నారు. ఈ నేపథ్యంలో 10 సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె చేపట్టినట్లు చెప్పారు. ఆన్‌లైన్ విధానంలో పనిచేసేందుకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే విడుదల చేయాలని, పథకాల లక్ష్య సాధన పేరుతో ఉద్యోగులపై వేధింపులు ఆపాలన్నారు. వారానికి ఐదు రోజులు పనిదినాలను అమలు చేయాలని కోరారు. పార్ట్‌టైం కంటింజెంట్ ఉద్యోగులకు వేతన బకాయిలు చెల్లించాలని, జీడీఎస్ వెరిఫికేషన్ డిక్లరేషన్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల వలే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో తపాలా ఉద్యోగుల సంఘ నేత కె.సింహాచలం, తపాలాశాఖ గ్రూప్–4 కార్యదర్శి బుడుమూరు చంద్రమోహన్, నాయకులు జ్యోతీశ్వరరావు, చంద్రశేఖరరావు, ఎన్.నారాయణరావు, పి.రామకోటేశ్వరరావు, జె.ఎల్.సత్యబాబు, సుదర్శనరావు, ఈశ్వరరావు, రఘురాం, కె.రమేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు విద్యాసంస్థల బంద్


మాట్లాడుతున్న అపుస్మా ప్రతినిధులు


శ్రీకాకుళం అర్బన్: ప్రైవేటు యాజమాన్యాలపై విద్యార్థి సంఘాలు జరుపుతున్న దౌర్జన్యాలకు నిరసనగా గురు వారం ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం(అపుస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటరావు, పి.శ్రీకాంతులు తెలిపారు. శ్రీకాకుళంలోని ఓ హోటల్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రమాదవశాత్తు పాఠశాలలో జరిగే దుర్ఘటనలకు యాజమాన్యాలను బాధ్యులను చేస్తూ విద్యార్థి సంఘాలు దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో సమస్యలు నెలకొన్నా, దుర్ఘటనలు జరుగుతున్నా కనీసం పట్టించుకోని విద్యార్థి సంఘాలు ప్రైవేటు పాఠశాలలో జరిగే చిన్న అంశాలను సైతం పెద్దవి చేయడం, యాజమాన్యాలపై దాడులకు పాల్పడడం తగదన్నారు. ప్రైవేటు పాఠశాలల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. విద్యార్థి సంఘాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్నారు. దీనికి నిరసనగానే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలూ భాగస్వాములై బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు విద్యావేత్తలు జామి భీమశంకర్, దుప్పల వెంకటరావులు తెలిపారు.

మౌన ప్రదర్శన, మానవహారం..

ప్రైవేటు కళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం చేపట్టనున్న బంద్ సందర్భంగా వైఎస్సార్ కూడలి నుంచి జీటీ రోడ్డు మీదుగా సూర్యమహల్ కూడలి వరకూ మౌన ప్రదర్శన నిర్వహించనున్నామని అపుస్మా ప్రతినిధులు తెలిపారు. ఎస్పీని, కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందిస్తామని చెప్పారు. సమావేశంలో విద్యావేత్తలు సురంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.


కొలువు దీరనున్న నాణేల గణనాథుడు

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని మెట్టక్కివలసలో వేద గణపతి ఆలయం ఆవరణంలో శుక్రవారం వినాయకచవితి సందర్భంగా ప్రతిష్టించేందుకు నాణేల గణనాథుడిని సిద్ధం చేశారు. 12 అడుగుల పొడవైన ఈ విగ్రహాన్ని తయారు చేసేందుకు 25 వేల రూపాయి నాణేలను వినియోగించారు. – ఆమదాలవలస





తిరుపతి చేతిలో పామాయిల్ కాయలతో రూపుదిద్దుకున్న గణేశుడు



వనమూలికలతో తయారుచేసిన దుర్గాదేవి


కళల గణపతి కేరాఫ్ తిరుపతి

కవిటి:

మట్టి గణపతిని పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి అంటూ వారం రోజులుగా పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి అందరికీ తెలుసు. కానీ ఐదారేళ్లుగా బైరి తిరుపతిరావు నినాదాలు తగ్గించి మౌనంగా తన బొమ్మలతోనే సమాజానికి సందేశాలు ఇస్తున్నారు. బొరివంకకు చెందిన బైరి తిరుపతిరావు ప్రస్థానం స్ఫూర్తిదాయకం. అంతకుమించి ఆసక్తికరం. పేదరికంలో పుట్టిన తిరుపతికి కళలంటే చాలా మక్కువ. 2000లో ఆయన ఈ రంగంలోకి అడుగు పెట్టారు. కడుపు నింపుకోవడంతో పాటు మనసారా పనిచేసేలా ప్రవృత్తినే వృత్తిగా ఎంచుకున్నారు. బొరివంక బాలగణపతి యూత్ ఆవిర్భావం తిరుపతిలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. 2012లో గణేష్ ఉత్సవాలకు పర్యావరణానికి మేలు చేకూర్చే గణపతి విగ్రహం తయారీ చేయాలనే కొత్త ఆలోచనకు బీజం పడింది. అదే ఏడాది ఉదానం ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి కాయలతో 2012లో నారికేళ గణపతిని తయారు చేసి పలువురు మన్ననలు పొందాడు. అనంతరం 2013లో నలుగు పిండితో నలుగు వినాయకుడు, 2014లో వరి విత్తనాలతో తయారుచేసిన వరినారు వినాయక విగ్రహాలు ఔరా అనిపించాయి. 2015లో భారతీయ వైద్యానికి మూలస్తంభం వంటి ఆయుర్వేదం ప్రాధాన్యత అందరికీ తెలిసేలా వనమూలికా వినాయకుడిని తయారు చేశారు. గత ఏడాది 2016 ఏదో కొత్తదనం ఉండాలని తపిస్తూ పామాయిల్ కాయలను వినియోగించి పామాయిల్ గణేశుడి విగ్రహాన్ని తయారు చేసి శభాష్ అనిపించుకున్నారు. ఈ ఏడాది కూడా కొత్తగా ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన కళలతో తాను సంతృప్తిగా పనిచేయడమే కాకుండా పది మందికీ ఉపాధి కల్పిస్తున్నారు. ఈయన వనమూలిక వినాయకుడి విగ్రహాన్ని తయారు చేసిన తర్వాత శ్రీకాకుళంలో ఓ ఆయుర్వేద వైద్యుడు తిరుపతిరావును పిలిచి వనమూలికలతో దుర్గా విగ్రహాన్ని శ్రీకాకుళంలో అదే ఏడాది ఏర్పాటుచేయించారు. ఈ విగ్రహాన్ని స్థానిక ఎంపీ రామ్మోహన్‌నాయుడు సైతం దర్శించి ప్రశంసించడంపై తిరుపతిరావు ఎంతో సంతోషించారు. ఇప్పటికే తిరుపతి తయారుచేసిన రెండు విగ్రహాలు రెండేళ్లలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాయి.



నలుగుపిండితో తయారు చేసిన విగ్రహం



వరినారుతో తయారు చేసిన వినాయకుడు



వనమూలికలతో తయారుచేసిన ఆయుర్వేద గణపతి



కుటుంబసభ్యులతో తిరుపతి



2012లో తయారు చేసిన నారికేళ వినాయకుడు



ఈ ఏడాది గణేష్ ఉత్సవాలకు తిరుపతి చేతిలో సిద్ధమవుతున్న గణనాథుడు

ప్రభుత్వ బడిలో

స్వచ్ఛ ఉత్సవాలు



- సెప్టెంబర్ ఒకటి నుంచి 15 వరకూ స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు
- పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి దత్తత తీసుకునే కార్యక్రమం
- స్వచ్ఛ విద్యాలయాలపై పోటీలు

జలుమూరు:

ప్రభుత్వ బడుల్లో చీపుళ్లు కదిలే కార్యక్రమానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. స్వచ్ఛత కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టడానికి స్వచ్ఛ ఉత్సవాలను నిర్వహించనున్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛ 'పఖ్వాడ' అమల్లో భాగంగా ప్రభుత్వం స్వచ్ఛ విద్యాలయ ఉద్యమానికి సిద్ధమైంది. సెప్టెంబరు ఒకటి నుంచి 15 వరకూ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు.

- ప్రతి పాఠశాలలో ఈ ఉత్సవాలు నిర్వహించేలా క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేశారు.
- ఉత్సవాల నిర్వహణకు సంబంధించి స్వచ్ఛ విద్యాలయంపై తయారు చేసిన ప్రేరణాత్మకమైన వీడియోలు, ప్రతిజ్ఞ, ఆరు రకాలు పాటలు, పాఠశాలలో నిర్వహించాల్సిన రోజువారీ కార్యక్రమాల వివరాలను ఇప్పటికే విడుదల చేశారు.
- ప్రజా ప్రతినిదులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో స్వచ్ఛ విద్యాలయం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- పాఠశాలలో వన మహోత్సవం, పరిశుభ్రత, దాతల సహకారంతో నీటి సదుపాయం కల్పించే చర్యలు తీసుకుంటారు.
- విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండల స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించనున్నారు.
- ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రతి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించి ఆ కార్యక్రమ నిర్వహణపై నివేదికలు, ఫొటోలు అందజేయాలని సర్వశిక్ష అభియాన్ పీఓ త్రినాథరావు వెల్లడించారు.



నిర్వహణ ఇలా...

- సెప్టెంబరు ఒకటిన మండల స్థాయిలో ఆయా పాఠశాల విద్యార్థులకు జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తారు.
- 4న పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్‌ఎంసీ చైర్మన్, ఎస్‌ఎంసీ సభ్యులు ఏఎన్‌ఎం, అంగన్‌వాడీలు, ఆయాలు, స్వయంశక్తి సభ్యులు అవగాహన ర్యాలీ చేస్తారు.
- 5న వన మహోత్సవం చేపడతారు. మొక్కలు నాటడం, మొక్కల వల్ల ఉపయోగాలు, నాటిన మొక్కలు దత్తత కార్యక్రమంపై విద్యార్థులకు వివరిస్తారు.
- 6న పాఠశాలలో పాతదస్త్రాలు, పాడైన ఫర్నీచర్, ఉపయోగపడని పరికరాలు, వృథా సామగ్రిని తొలగించడం, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడం చేస్తారు.
- 7న తరగతి గదుల అలంకరణ, పాఠశాల రికార్డులు, పిల్లలు పుస్తకాలకు అట్టలు వేసే కార్యక్రమం.
- 8న పాఠశాల స్థాయిలో విద్యార్థులకు స్వచ్ఛ విద్యాలయంపై క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం.
- 11న స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు(పాఠశాల స్థాయిలో గెలుపొందిన వారికి) పోటీల నిర్వహణ.
- 12న పాఠశాల ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడం, నీటి సదుపాయం లేని చోట దాతల సహాయంతో ఏర్పాటు, చేతులు శుభ్రపరిచే దినోత్సవం నిర్వహిస్తారు.
- 13న మండల స్థాయిలో (కాంప్లెక్స్ స్థాయిలో) గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం.
- 14న విద్యాలయంలో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాల ఫొటోల ప్రదర్శన, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్‌ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం.
- 15న మండల స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తారు.

ఆట ముగిసె

- హోరాహోరీగా సాగిన గిరి ఒలింపిక్ పోటీలు
- ముగిసిన ఆశ్రమ పాఠశాలల క్రీడలు

సీతంపేట:

జిల్లాలోని 47 ఆశ్రమ పాఠశాలలు, 4 గురుకుల పాఠశాలలకు గత నాలుగురోజులుగా సీతంపేట, మెళియాపుట్టి, మందస క్లస్టర్ల పరిధిలో జరిగిన గిరి ఒలిపిక్ క్రీడలు బుధవారంతో ముగిశాయి. ఫైనల్ విజేతల వివరాలను సంబంధిత అధికారులు విడుదల చేశారు. వీరికి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేయనున్నారు.



షాట్‌పుట్ వేస్తున్న బాలిక



పరుగు పందెంలో బాలురు

సీనియర్ బాలికల విభాగంలో...

కబడ్డీలో సీతంపేట ఏపీఆర్ విన్నర్‌గాను, బీంపురం ఆశ్రమపాఠశాల రన్నర్‌గా నిలిచింది. ఖోఖోలో సీతంపేట ఆశ్రమపాఠశాల, హడ్డుబంగి, వాలీబాల్‌లో సీతంపేట, పూతికవలస, షటిల్ బ్యాడ్మింటన్‌లో బందపల్లి, సీతంపేట, ఆర్చరీలో పట్టులోగాం, సీతంపేట ఆశ్రమ పాఠశాల, వెన్నెలవలసలు విజేతలుగా నిలిచాయి. అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో బి.అమృత(భీంపురం), బి.సునీత(పూతికవలస), ఎస్.మౌనిక (ఏపీఆర్ సీతంపేట), 400 మీటర్ల పరుగు పందెంలో ఎస్.భాగ్యలక్ష్మి (ఏపీఆర్ సీతంపేట), బి.అమృత(బీంపురం), ఎస్. గాయిత్రి(హడ్డుబంగి), లాగ్ జంప్‌లో కె.శ్రీదేవి(బందపల్లి), బి.సునీత(పూతికవలస), బి.అమృత(భీంపురం), షాట్‌పుట్‌లో కె.శ్రీదేవి,కె.హరిక (బందపల్లి), ఎస్.రాజేశ్వరి(బరణికోట), 400 మీటర్ల పరుగు పందెంలో సీతంపేట ఏపీఆర్, బందపల్లి, హడ్డుబంగి పాఠశాలలు గెలిచాయి.

బాలికల జూనియర్ విభాగంలో..

జూనియర్ బాలికల విభాగంలో వాలీబాల్ విజేత సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల నిలిచింది. హడ్డుబంగి రన్నర్‌గా గెలుపొందింది. ఖోఖోలో పెద్దమడి విన్నర్‌గాను సీతంపేట ఏపీఆర్ గురుకులం రన్నర్‌గా నిలిచింది. కబడ్డీలో పెద్దమడి ఆశ్రమ పాఠశాల, సీతంపేట ఏపీఆర్‌లు, షటిల్ బ్యాడ్మింటన్‌లో సీతంపేట బాలికలు, పూతికవలస, ఆర్చరీలో సీతంపేట మొదటి స్థానం, పట్టులోగం ద్వితీయ, బందపల్లి తృతీయ స్థానంలో నిలిచింది. అథ్లెటిక్స్‌లో 100 మీటర్ రన్నింగ్‌లో ఎ.శాంతి(పూతికవలస), బి.అనసూయమ్మ(సీతంపేట), ఎ.రిబ్బిక(ఓండ్రుజోల), 400 మీటర్ల రన్నింగ్‌లో ఎ.శాంతి (పూతికవలస), ఎస్.ప్రశాంతి (సామరెల్లి), కె.శిరీష(హడ్డుబంగి), షాట్‌పుట్‌లో జె.మోహిని (బందపల్లి), ఎ.కావ్య(సీతంపేట), కె.శిరీషా(హుడ్డుబంగి), లాంగ్ జంప్‌లో కె.సుశీల(సామరెల్లి), ఎస్.లక్ష్మి(పట్టులోగాం), ఎ.శాంతి(పూతికవలస), రిలే 4 ఇంటు 100 మీటర్లలో సామరెల్లి, పూతికవలస, పెద్దమడి బాలికలు నిలిచారు.

బాలుర సీనియర్ విభాగంలో..

కబడ్డీలో మల్లి ఏపీఆర్ విన్నర్, రన్నర్‌గా చిన్నబగ్గ, ఖోఖోలో దోనుబాయి, సీతంపేట, వాలీబాల్‌లో దోనుబాయి, సీతంపేట ఏపీఆర్‌ఎస్, షటిల్‌లో దోనుబాయి, లబ్బ, ఆర్చరీలో మల్లి, సీతంపేటలకు లభించాయి. అథ్లెటిక్స్‌లో వంద మీటర్ల పరుగు పందెంలో జె.గణేష్(జయపురం), ఎన్.జోగారావు(కిల్లోయి), ఎస్.పాల్‌దినకర్ (పెద్దమడి), 800 మీటర్ల పరుగు పందెంలో ఎస్.గురపన్న (గంగంపేట), జె.ఈశ్వరరావు (జయపురం), జి.వినోద్(లాబర), లాంగ్‌జంప్‌లో జె.గణేష్(జయపురం), బి.అంజికుమార్(టెక్కలి), ఎస్.లింగరాజు(శంబాం), షాట్‌పుట్‌లో బి.మోజేశ్(లబ్బ), కె.బాలరాజు(గంగంపేట), ఎస్.రాజు(శంబాం), 4 ఇంటు 100లో మందస, జయపురం, మల్లి ఆశ్రమపాఠశాలలు నిలిచాయి.

బాలుర జూనియర్ విభాగంలో

వాలీబాల్ విన్నర్‌గా సీతంపేట ఆశ్రమ పాఠశాల, రన్నర్‌గా ఎస్.ఎస్.మణుగు, ఖోఖోలో మల్లి, కిల్లోయి ఆశ్రమ పాఠశాలలు, కబడ్డీలో చిన్నబగ్గ, దోనుబాయి ఆశ్రమ పాఠశాలలు, షటిల్ బ్యాడ్మింటన్‌లో సీతంపేట, జయపురం, ఆర్చరీలో మల్లి, పాలకొండ, సీతంపేట, 100 మీటర్ల పరుగుపందెంలో ఎస్.నీలయ్య (మల్లి ఏపీఆర్), ఎస్.సలీమ్(సీతంపేట ఏపీఆర్), కె.అభిషేక్(పెద్దమడి ఏపీఆర్), 800 మీటర్ల పరుగుపందెంలో ఎస్.నీలయ్య, (మల్లిఏపీఆర్), ఎస్.విశ్వనాథం (లొత్తూరు), ఎస్.ఇమ్మాన్యుయల్ (సీతంపేట),షాట్‌పుట్‌లో ఎస్.నీలయ్య (మల్లి ఏపీఆర్), కె.అభిషేక్(పెద్దమడి ఏపీఆర్), ఎం.రాజు (సీతంపేట ఏపీఆర్), లాంగ్‌జంప్‌లో ఎస్.సలీం(ఏపీఆర్ మల్లి), ఎ.కామేష్(పెద్దపొల్ల), రిలేలో కిల్లోయి, చిన్నబగ్గ, పీఎల్‌పురం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కోఆర్డినేటర్ ఎం.వాసుదేవాచారి, పీడీ, పీఈటీలు ఆర్‌సీ రెడ్డి, పి.రమణమూర్తి, జె.జె రెడ్డి, బి.వీ రమణ, వీ.ఏ భాస్కర్, అక్బర్, ఎం.వెంకటరావు, రాజారావు, ఆనంద్, మురళి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

యువ కళాకారులకు

ఉపకార వేతనాలు

సీతంపేట:

దేశీయ సాంస్కృతిక కళారంగాల్లో ప్రావీణ్యం సంపాదించేందుకు ఆ రంగాల కోర్సుల్లో రాణిస్తున్న యువ కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అనే పథకం అందుబాటులో ఉంది. భారతదేశంలో భారతీయ సంప్రదాయ సంగీ తం, సంప్రదాయ నృత్యం, నాటకం, ముఖాభినయం, దృశ్యకళ, జానపద కళ, సంప్రదాయ దేశవాళీ కళ, లైట్ క్లాసికల్ సంగీ త రంగంలో యువ కళాకారులకు ఉన్నత శిక్షణ కోసం ఈ ఉపకార వేతనాలను కేంద్రం ఏటా అందిస్తోంది. 2017–18 సంవత్సరానికి గాను అర్హులైన కళాకారుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

అభ్యర్థి అర్హతలు..

- అభ్యర్థి భారత సంతతికి చెందిన వారై ఉండాలి. వయో పరిమితి 18 నుంచి 25 ఏళ్ల లోపు (2017 ఏప్రిల్ 1నాటికి)ఉండాలి.
- అభ్యర్థి తీసుకుంటున్న శిక్షణకు సంబంధించిన విద్యార్హత కలిగి ఉండాలి.
- ప్రాథమిక దశలో శిక్షణ తీసుకునే వారు ఈ ఉపకార వేతనాలకు అనర్హులు. అభ్యర్థి ఐదేళ్ల పాటు గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలో ఆయా కళలను అభ్యసించి ఉండాలి. ఆ కళలకు సంబంధించిన పరిజ్ఞానం ఉండాలి.

ఉపకార వేతనాలు ప్రధానం చేసే కళారంగాలు..

భారతీయ సంప్రదాయ సంగీతం: సంప్రదాయ హిందుస్థానీ సంగీతం(గాత్రం, వాయిద్యం), సంప్రదాయ కర్ణాటక సంగీతం (గాత్రం, వాయిద్యం మొదలైనవి).

- భరతనాట్యం, కథక్, కూచిపూడి, కథాకళి, మోహినీఅట్టం, ఒడిస్సీ నృత్యం, సంగీతం, మణిపురి నృత్యం, సంగీతం, తంగ్జా, గౌడియా నృత్యం, ఛౌనత్యం, సంగీత శాస్త్రీయ నృత్యం.
- నాటక కళలో ఏదైనా ప్రత్యేక విషయంలో నటన, దర్శకత్వం లాంటి వాటికి ఇస్తారు. కానీ నాటక రచన పరిశోధనలు మినహాయించారు.
- ముఖాభినయం, లేఖాచిత్రాలు, శిల్పకళ, చిత్రలేఖనం, సృజనాత్మక చాయ చిత్రకళ, మృణ్మయ కళ అండ్ పింగాణీ మెదలైనవి. తుమ్రి, దద్రా, తప్పా, కవాలి, గజల్,లైట్‌క్లాసికల్, సంగీత ఆధారిత కర్ణాటక శైలీ మొదలైనవి

నెలకు రూ.5 వేలు ప్రోత్సాహం

స్కీమ్ ఫర్ స్కాలర్ షిప్ టు యంగ్ ఆర్టిస్ట్ ఇన్ డిఫరెంట్ కల్చర్ ఫీల్డ్స్ పథకానికి ఎంపికైన విద్యార్థికి తను ఉండడానికి అయ్యే ఖర్చులకు, ప్రయాణికులకు, పుస్తకాలకు, కళా వస్తువులు లేదా ఇతర పరికరాలకు, ట్యూషన్/శిక్షణ కోసం నెలకు రూ. 5 వేలు చొప్పున ఉపకార వేతనం అందిస్తారు. ఉపకార వేతన వ్యవధి రెండేళ్లు. ఈ పథకంలో ఎంపికైన నాటి నుంచి రెండేళ్ల పాటు నగదు ప్రోత్సాహకం చెల్లిస్తారు. ప్రతి సారి శిక్షణ స్వభావాన్ని విద్యార్థి పూర్వ శిక్షణ, నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని నిర్ణయిస్తారు. సాధారణంగా అది ఒక గురువు/మాస్టర్ కింద లేదా గుర్తింపు పొందిన సంస్థలో శిక్షణ పొందుతూ ఉండాలి.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇలా...

అర్హులైన కళాకారులు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గడువు తేదీ అంటూ ఏదీ లేదు. వచ్చే ఏడాది మార్చి 31 వరకూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇండియా కల్చర్ గవ్ ఇన్‌లో లాగిన్ అవ్వాలి. కనిపించే స్క్రీన్ ఎడమభాగంలో లాగిన్ అవ్వాలి.

ఎంవోసీ స్కీమ్ అప్లికేషన్ వద్ద క్లిక్ చేయాలి. అప్పుడు కల్చర్‌టీమ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎస్‌ఎంఎస్) అనే విండో ఓపెన్ అవుతుంది. అక్కడ న్యూ యూజర్ కాలం క్లిక్ చేయాలి. వెంటనే వ్యక్తిగత రిజిస్ట్రేషన్ ఫారం ఓపెన్ అవుతుంది. అక్కడ పర్సనల్ డిటేల్స్, కాంట్రాక్ట్ డిటేల్స్, బ్యాంకు డిటేల్స్ నమోదు చేయాలి. పోటో, ధ్రువీకరణ పత్రాలు రిజిస్ట్రేషన్‌తో పాటు అప్‌డేట్ చేయాలి.

వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సినవి

విద్యార్హతకు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లు లేని పక్షంలో సెల్ఫ్ అటెస్టేషన్ కాపీ ఆఫ్ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్(డిగ్రీ, డిప్లమా మొదలైనవి), పుట్టిన తేదీ ధ్రువీకరణ కోసం ఎస్‌ఎస్‌సీ తత్సమాన ఉత్తీర్ణతా పత్రం, అభ్యర్థి ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, చిత్రలేఖనం వంటి కోర్సుల కోసం దరఖాస్తు చేసుకునే వారు విజువల్ ఆర్ట్‌లో బీఎఫ్‌ఏ/తసమాన కోర్సులు చేసి ఉండాలి. ఈ సర్టిఫికెట్‌తో పాటు సెఫ్ అటెస్టేషన్ కాపీలే జతచేయాలి. మరిన్ని వివరాలకు ఇండియా కల్చర్ వెబ్‌సైట్ విజిట్ చేయాలి.



వెబ్‌సైట్